www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
26.12.2023
సంపుటి:2 సంచిక:349

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

- ఆమె నా పరువు తీసేలా మాట్లాడారు
- తన రాజకీయ ప్రయోజనం కోసం మా కుటుంబాన్ని వాడుకున్నారు
- మా కుటుంబానికి ఎంతో మంచి పేరుంది
- మమ్మల్ని అభిమానించే వాళ్లు దేశవ్యాప్తంగా ఉన్నారు
- నాంపల్లి కోర్టుకు హాజరైన నాగార్జున
- వాంగ్మూలం నమోదు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ మంత్రి కొండా సురేఖపై దాఖలు చేసిన పరువునష్టం దావాపై టాలీవుడ్ నటుడు నాగార్జున, ఆయన భార్య, నటి అమల, నటుడు నాగచైతన్య నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. తమ కుటుంబానికి మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని, సినిమా రంగం ద్వారా దేశ వ్యాప్తంగా తమ కుటుంబానికి ప్రజల ఆధారాభిమానాలు ఉన్నాయని నాగార్జున చెప్పారు. తమ కుటుంబసభ్యులు నటించిన సినిమాలకు సైతం జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని, సినిమా రంగంతో పాటు పలు సామజిక సేవా కార్యక్రమాలు సైతం తన ఫ్యామిలీ చేస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. నటుడు నాగార్జునతో పాటు సుప్రియ వాంగ్మూలాన్ని

..మిగతా 2 లో

# ఎగ్జిట్ పోల్స్ తలకిందులు

- హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్
- జమ్ము కశ్మీర్ లో ఎన్సీ కూటమి
- హస్తం పార్టీకి తీవ్ర నిరాశ
- పనిచేయని ఏడు గ్యారెంటీలు
- అనూహ్యంగా పుంజుకున్న బీజేపీ
- జమ్ముకశ్మీర్ లో గణనీయమైన సీట్లు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు టీ 20 మ్యాచ్‌ను తలపించాయి. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో దూసుకెళ్లిన కాంగ్రెస్ ఒక్కసారిగా పడిపోయింది. ఈవీఎంలు లెక్కింపు తర్వాత వైకుంఠపాళీ ఆటలో మాదిరిగా ఒక్కో సీటు తగ్గుతూ వచ్చింది కాంగ్రెస్. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లతో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. మొదట్లో కాంగ్రెస్ దూసుకెళ్లింది. దాదాపు అరవైకిపైగా స్థానాల్లో ఆధిక్యం చూపించింది. ఈ దెబ్బకు బీజేపీకి 20 స్థాలైనా వస్తాయా అన్న అనుమానం కలిగింది. కానీ 10 గంటల తర్వాత ఫలితాలు తారుమారు అవుతూ వచ్చాయి. అప్పటి వరకు విజయం దిశగా దూసుకెళ్తున్న కాంగ్రెస్ ఒక్కసారిగా పడిపోయింది. బీజేపీ సునామీ మొదలైంది. ఒకానొక దశలో ఇరు పార్టీల మధ్య హోరాహోరీ పోరు తప్పదేమో అన్నట్టు ఫలితాలు వచ్చాయి. అయినా చివరకు బీజేపీ పై చేయి సాధించింది. యాభైకు పైగా స్థానాల్లో ఆధిక్యం చూపించి హర్యానాలో ఒంటరిగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. హర్యానాలో మొదటి ట్రెండ్స్ చూసిన కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఏఐసీసీ కార్యాలయం వద్ద స్వీట్స్ పంచుకున్నాయి. బాణసంచా పేల్చాయి. వాళ్ల సంతోషం ఎంతసేపు నిలవలేదు. అక్కడ బీజేపీ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు వస్తున్నాయి. పోలింగ్ జరిగిన హర్యానాలో 67.90% ఓటింగ్ నమోదైంది. 90 అసెంబ్లీ సీట్లు ఉన్న హర్యానాలో 46 సీట్లు సాధించిన వాళ్లే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు.
హరియాణాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 46 స్థానాలు అవసరం. ప్రస్తుతం ఇక్కడ భాజపా ఆధిక్యం, గెలుపు కలిపి 47 స్థానాల్లో దూసుకెళ్తోంది. కాంగ్రెస్ 37 స్థానాలకు పరిమితమైంది. ఐఎన్ఎల్డీ 2, ఇతరులు 4 స్థానాల్లో (ఆధిక్యం/గెలుపు) కొనసాగుతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతా తెరవకపోవడం గమనార్హం.

**జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి ఏంటీ?**
జమ్మూకశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ దూసుకెళ్తోంది. ప్రస్తుతం ఆధిక్యం, గెలుపు కలిపి 43 స్థానాల్లో దూసుకెళ్తోంది. ఇక, భాజపా 28, పీడీపీ 2, కాంగ్రెస్ 7 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. ఇతరులు 10 స్థానాల్లో (ఆధిక్యం/గెలుపు) కొనసాగుతున్నారు. ఇక్కడ, భాజపా, పీడీపీ

..మిగతా 2 లో



# సత్యమే గెలిచింది

- గెలుపు అనంతరం వినేశ్ ఫోగట్
- ప్రత్యర్థిపై 6,015 ఓట్ల తేడాతో గెలుపు
- ఈ దేశం నాకిచ్చిన ప్రేమను ఎప్పటికీ నిలబెట్టుకుంటాను

..మిగతా 2 లో

## హర్యానాలో ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయ్

- ప్రజల అభీష్టాన్ని బీజేపీ తారుమారు చేసింది
- ఫలితాలను అంగీకరించబోం
- కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, జైరాం రమేశ్

..మిగతా 2 లో

# గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా

**- రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా చెల్లింపుపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు గల్ఫ్ మృతుల కుటంబ సభ్యులకు రూ.5 లక్షలు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతర్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో 2023 డిసెంబరు 7 తర్వాత మరణించిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా వర్తిస్తుందని మార్గదర్శకాల్లో సీఎస్ శాంతికుమారి వెల్లడించారు.కార్మికులు మృతి చెందిన ఆరు నెలల్లో భార్య, పిల్లలు లేదా తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్కు దరఖాస్తు సమర్పించాలని సీఎస్ శాంతికుమారి తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం, పాస్ పోర్టు, బ్యాంకు ఖాతా తదితర వివరాలతో దరఖాస్తు చేయాలని పేర్కొన్నారు. ఆర్థిక సాయం రూ.5 లక్షలు నేరుగా బ్యాంకులో జమ చేయనున్నట్లు చెప్పారు.





# ఖాతా తెరిచిన ఆప్

- జమ్ముకశ్మీర్‌లో తొలి విజయం
- దోడా అసెంబ్లీ స్థానంలో ఆప్ అభ్యర్థి మెహ్రాజ్ మాలిక్ విజయం

జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎట్టకేలకు ఖాతా తెరిచింది. తొలి విజయం నమోదు చేసింది. దోడా అసెంబ్లీ స్థానంలో ఆప్ అభ్యర్థి మెహ్రాజ్ మాలిక్ విజయం సాధించారు. సమీప బీజేపీ అభ్యర్థి గజయ్ సింగ్ రాణాపై 4,538 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ గెలుపుతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద డ్యాన్సులు

..మిగతా 2 లో

## రేవంత్ నువ్వు సోషల్ మీడియా పిల్లలను చూసే భయపడుతున్నావ్

# నీకు కేసీఆర్ కావాలా?



- రైతుల వీడియోలు పోస్ట్ చేస్తే కేసు పెడతారా?
- కేసీఆర్ దగ్గరకు పోవాలంటే మమ్మల్ని దాటాలి
- తెలంగాణ బిడ్డలు రజాకార్లకు భయపడలేదు..
- నీకు భయపడతారా?
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
మా సోషల్ మీడియా పిల్లలను చూస్తేనే నీవు వణికిపోతున్నావ్.. లాగు తడుస్తుంది. నీకు అప్పుడే కేసీఆర్ కావాలా..? అని సీఎం రేవంత్ రెడ్డిపై సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన అన్నదాతల వీడియోలను పోస్టు చేసిన సోషల్ మీడియా యాక్టివిస్టలకు లుక్ అవుట్ నోటీసులు ఇచ్చి బెంగళూరులో అరెస్టు చేస్తున్నావ్. అలాంటి నీకు అప్పుడే కేసీఆర్ కావాలా..? మమ్మల్ని అందర్నీ దాటుకుంటూ నువ్వు కేసీఆర్ దగ్గరకు పోవాలి.. అసలు నువ్వు

..మిగతా 2 లో

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- విద్యుత్ శాఖలో భారీ ఉద్యోగాల భర్తీ
- త్వరలోనే నోటిఫికేషన్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్రంలో నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ శాఖలో త్వరలోనే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను ఇప్పటికే పూర్తి చేశామని.. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలు 1912 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. 'ఇటీవల వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునే చర్యలు చేపట్టాం. వరదల సమయంలో శ్రమించిన విద్యుత్ సిబ్బందికి అభినందనలు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేస్తాం. దసరా కంటే ముందుగానే పెండింగ్ బకాయిలు విడుదల చేస్తాం.' అని భట్టి పేర్కొన్నారు.
రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా పవర్ పోకుండా చూస్తున్నామని.. రైతులకు సోలార్ సిస్టం అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని భట్టి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ అధికారుల పాత్ర చాలా కీలకమని.. విద్యుత్ సిబ్బంది, అధికారులు పొలం బాట పట్టాలని.. ఎక్కడా విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని నిర్దేశించారు. పొలాల్లో స్తంభాలు ఒరిగిపోకుండా చూడాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మనం కూడా మారాల్సి ఉంటుందని.. విద్యుత్ శాఖకు కూడా స్టాఫ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికంగా వస్తోన్న మార్పులు ఆ కళాశాలలో నేర్పించాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు.



# సీఎం మాదిగలకు ద్రోహం చేస్తున్నారు

- వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీ వద్దు
- రేవంత్ రెడ్డి తీరు మాలలకు కొమ్ముకాస్తున్నారు.
- మంద కృష్ణమాదిగ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ

..మిగతా 2 లో

# రాహుల్ వల్లే కాంగ్రెస్ ఓటమి

- గ్యారెంటీల గారడీ హర్యానాలో పనిచేయలేదు
- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మోసం జనం గమనించారు
- కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పారు
- ఏడు గ్యారెంటీల మోసం ఫెయిల్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కర్ణాటకలో ఐదు గ్యారంటీలు, తెలంగాణలో ఆరు గ్యారంటీలు అంటూ అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్, ఏడు గ్యారెంటీల పేరిట మభ్యపెట్టాలని చూసినప్పటికీ హర్యానా ప్రజలు ఆ పార్టీకి చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారని కేటీఆర్ అన్నారు. హామీల అమలులో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేస్తున్న మోసాన్ని దేశం మొత్తం గమనిస్తోందని చెప్పడానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. అబద్ధపు హామీలతో అధికారం సాధించి ఆ తరువాత ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని తాము మొదటి నుంచి

..మిగతా 2 లో

# ఈడీ విచారణకు హాజరైన అజహారుద్దీన్

- హెచ్ సీఏ అవకతవకలపై ఆరోపణలు
- ఆయన స్టేట్ మెంట్ నమోదు చేసిన అధికారులు
- అక్టోబర్ 3లోగా విచారణకు హాజరు కావాలని ఆదేశాలు
- 20 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్ మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో (హెచ్‌సీఏ) ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అజారుద్దీన్ ఈరోజు హైదరాబాద్ ఫతే మైదాన్ రోడ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరైనట్లు అధికారిక వర్గాలు



..మిగతా 2 లో



# ఎగ్జిట్ పోల్స్ తలకిందులు

**మొదటిపేజీ తరువాయి**

ఒంటరిగా పోటీ చేశాయి. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తులో ఉన్నాయి.

అటు జమ్మూకాశ్మీర్‌లో మాత్రం కాంగ్రెస్ కూటమి విజయం సాధించే దిశగా సాగుతోంది. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో మొదటిసారిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి పట్టం కడుతున్నట్టు అర్థమవుతోంది. ఇక్కడ కాంగ్రెస్NCతో కలిసి పోటీ చేసింది. PDP, బీజేపీ ఒంటరిగానే బరిలోకి దిగారు. 90 మంది సభ్యులున్న అసెంబ్లీకి మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 పోలింగ్ చేపట్టారు.

ఇక్కడ కూడా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కాస్త తప్పాయి. కాంగ్రెస్ కూటమి గెలుస్తుందని చెప్పినా అది బొటాబొటి మెజార్టీ ఉంటుందని చాలా సంస్థలు అంచనా వేశారు. కానీ వాటీని కాదని కాంగ్రెస్ కూటమికి పూర్తి స్థాయి మెజార్టీని ప్రజలు పట్టం కట్టారు. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఇండీ కూటమికి 35 నుంచి 50 సీట్లు రావచ్చని చెప్పుకొచ్చాయి. పీడీపీకి 4 నుంచి 12 సీట్లు వస్తాయని అంచనా వేశాయి. ఇప్పుడు ఫలితాలు చూస్తుంటే మాత్రం బీజేపీ 28 స్థానాల్లో ఆధిక్యంతో రెండో స్థానంలో ఉంటే పీడీపీ నాలుగు స్థానాల్లో మాత్రమే ఆధిక్యత చూపిస్తోంది. కాంగ్రెస్, ఎన్సీ కూటమి మాత్రం దాదాపు 50 స్థానాల్లో స్పష్టమైన పైచేయి సాధించి అధికారం చేపట్టే దిశగా దూసుకెళ్తోంది.

# సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోండి

**మొదటిపేజీ తరువాయి**

నమోదు చేసుకున్న కోర్టు కేసు తదుపరి విచారణ అక్టోబర్ 10కి వాయిదా వేసింది. ఆరోజు మరో సాక్షి వెంకటేశ్వర్లు స్టేట్ మెంట్ ను కోర్టు రికార్డు చేయనుంది.

**మంత్రిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరిన నాగార్జున**

తన కొడుకు నాగ చైతన్య, సమంతల విడాకులు మాజీ మంత్రి కేటీఆర్ కారణంగా జరిగాయని మంత్రి కొండా సురేఖ అసభ్యంగా మాట్లాడారని చెప్పారు. అందులో నా ప్రమేయం సైతం ఉన్నట్లు మహిళా మంత్రి బహిరంగంగా అలా మాట్లాడం వల్ల మా కుటుంబ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లిందని నాగార్జున స్టేట్ మెంట్ ను కోర్టు రికార్డు చేసింది. తమ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును నాగార్జున కోరారు. బాధ్యత గల మంత్రి పదవిలో ఉండి, ఓ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తమను ఎంతగానో బాధించాయని నాగార్జున అన్నారు.పిటిషన్ ఫైల్ చేయడానికి కారణం, ఉద్దేశం ఏంటని నాగార్జునను కోర్టు ప్రశ్నించింది. మంత్రి కొండా సురేఖ తమ రాజకీయ ప్రయోజనాల కోసం తన ఫ్యామిలీపై అమర్యాద పూర్వక వాఖ్యలు చేశారని.. దాంతో తమ పరువు, మర్యాదలకు భంగం వాటిల్లిందని నాగార్జున స్టేట్ మెంట్ ఇచ్చారు. ముఖ్యంగా తన కొడుకు నాగచైతన్య, సమంత విడాకులుపై మంత్రి కొండా సురేఖ అనుచిత వాఖ్యలు చేశారని.. ఆమె చర్యలకు ఆదేశించాలని కోర్టును నాగార్జున కోరారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, అందుకే పరువు నష్టం దావా వేసినట్లు నాగార్జున తెలిపారు.

**కోర్టు ఆదేశాలతో విచారణకు హాజరైన నాగార్జున ఫ్యామిలీ**





నాగార్జున వేసిన పరువునష్టం పిటిషన్ పై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. సీనియర్ న్యాయవాది అశోక్ రెడ్డి ఆయన తరఫున వాదనలు వినిపించారు. తెలంగాణ మంత్రి కొండా సురేఖ నటుడు నాగార్జున కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని.. ముఖ్యంగా నటీనటులు నాగ చైతన్య, సమంత విడాకులపై చేసిన వ్యాఖ్యలు వారి కుటుంబం పరువు ప్రతిష్టలు దిబ్బతినేలా ఉన్నాయని వాదనలు వినిపించారు. వాదనలు విన్న కోర్టు పిటిషనర్ నాగార్జున స్టేట్ మెంట్ రికార్డు చేయాలని.. ఆయనను కోర్టుకు హాజరు కావాలని, సాక్షులు సైతం రావాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో నాగార్జున, అమల, నాగచైతన్య నాంపల్లి కోర్టుకు మంగళవారం మధ్యాహ్నం హాజరయ్యారు. వీరితో పాటు నాగార్జున ఓ సోదరి, ఆయన మేనకోడలు సుప్రియ ఇతర సాక్షులు కోర్టుకు హాజరయ్యారు. నాగార్జున స్టేట్ మెంట్ రికార్డు చేసుకున్న కోర్టు మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకుంటారా, లేక మందలించి వదిలేస్తారా అనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# రాహుల్ వల్లే కాంగ్రెస్ ఓటమి

**చెబుతూనే ఉన్నామని గుర్తు చేశారు.**

**కాంగ్రెస్ గ్యారంటీల గారడిని నమ్మలేదు !**

ఒక్కో రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఒక్కో గ్యారెంటీ పెంచుకుంటూ గారడీ చేద్దామని చూసి.. కాంగ్రెస్ బొక్కబోర్లా పడిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు చిత్తుకాగితంతో సమానంగా మారిపోయిందని మండిపడ్డారు. ఏడు గ్యారంటీలు అంటూ తమ మోసాన్ని విస్తరించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నం ఘోరంగా విఫలమైందన్నారు. అలవి కానీ హామీలతో గద్దెనెక్కాలని భావించిన కాంగ్రెస్ కు జనం కర్రు కాల్చి వాత పెట్టారని చెప్పారు. హర్యానా ప్రజలిచ్చిన తీర్పుతో గ్యారంటీలకు ఇక వారెంటీ లేదన్నది స్పష్టంగా తేలిపోయిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ, కర్ణాటక ప్రజలకు కాంగ్రెస్ గ్యారంటీల డొల్లతనం పూర్తిగా అర్థమైపోయిందని స్పష్టంచేశారు. అటు హిమాచల్ ప్రదేశ్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని, ఆయా రాష్ట్రాల్లో పాలనాపరమైన వైఫల్యాలు కాంగ్రెస్ ఓటమికి కారణమని వెల్లడించారు. సోషల్ మీడియా విస్తృతి రోజురోజుకూ పెరిగిపోతున్న ఈ రోజుల్లో రాష్ట్రాలు వేరైనా ప్రజల నుంచి వాస్తవాలు దాచడం సాధ్యం కాదని స్పష్టంచేశారు.

**రాహుల్ బలహీన నాయకత్వం కూడా కారణం**

కాంగ్రెస్ తో హోరాహోరీ ఉన్న రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తోందని, ఆ పార్టీ ఓటమికి రాహుల్ గాంధీ బలహీనమైన నాయకత్వం కూడా ఓ ప్రధాన కారణమని ధ్వజమెత్తారు. బీజేపీని ఢీకొని నిలువరించే శక్తి కేవలం ప్రాంతీయ పార్టీలకు మాత్రమే ఉన్నదనే విషయం ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలను చూస్తే అర్థమైపోతుందన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ ఫలితాలు కూడా రెండు జాతీయ పార్టీలకు ఏమాత్రం ఆశాజనకంగా ఉండవని భావిస్తున్నట్లు కేటీఆర్ చెప్పారు. మొత్తంగా ఈ ఫలితాలను చూస్తుంటే 2029లో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ లకు సాధారణ మెజార్టీ సాధ్యం కాదన్నది స్పష్టంగా అర్థమవుతోందన్నారు. బలమైన ప్రాంతీయ పార్టీలే తదుపరి కేంద్రం ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించనున్నాయన్నారు. ఈ విషయాన్ని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామన్నారు. దేశంలో సమాఖ్య స్ఫూర్తిని, సమగ్రతను, సెక్యులరిజాన్ని కాపాడాలని కోరుకునే మేధావులు, ప్రజలంతా ప్రాంతీయ పార్టీలకు మద్దతు తెలపాల్సిన అవసరం ఉందన్నారు.

**2029లో ప్రాంతీయ పార్టీలదే రాజ్యం**

హర్యానాలో కాంగ్రెస్ ఓటమితోనైనా రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలని కేటీఆర్ సూచించారు. చెప్పే మాటలకు చేస్తున్న పనులకు పొంతన లేనప్పుడు ఇలాంటి చెంపపెట్టులాంటి ఫలితాలు తప్పవన్నారు. బుల్డోజర్ రాజ్, పార్టీ ఫిరాయింపులు, రాజ్యాంగ పరిరక్షణ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామాలకు హర్యానా ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ బుల్డోజర్ రాజ్ లు, పార్టీ ఫిరాయింపులు, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా వ్యహహారాలు నడుస్తుంటే రాహుల్ గాంధీ చూసీ చూడనట్లు వ్యవహరించిన తీరును దేశం మొత్తం గమనిస్తోందన్నారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగిన చందంగా తాను చేసే పనులను ప్రజలు గుర్తించరని భావించటం రాహుల్ గాంధీ అమాయకత్వమన్నారు. రాహుల్ గాంధీ బలహీన నాయకత్వమే ప్రతిసారి బీజేపీకి వరంగా మారుతోందని చెప్పారు. అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిన తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికైనా ఇచ్చిన గ్యారెంటీలు అమలుచేయకపోతే.. ముమ్మందు కూడా కాంగ్రెస్ కు ఇంతకన్నా పెద్ద ఎదురుదెబ్బలు తప్పవని కేటిఆర్ స్పష్టంచేశారు. గాలిలో దీపంలాంటి హామీలతో రూపొందించే గ్యారెంటీ కార్డులకు ప్రజాక్షేత్రంలో కాలం చెల్లిందనే విషయాన్ని ఇప్పటికైనా కాంగ్రెస్ గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చి, పది నెలలైనా ఒక్క గ్యారెంటీని గా సక్రమంగా అమలుచేయని కాంగ్రెస్ కు ప్రజలు కర్రుగాల్చి వాతపెట్టడం ఖాయమని మండిపడ్డారు. తెలంగాణలో సంక్షేమ రంగాన్ని సమాధి చేసి.. పదేళ్ల ప్రగతికి పూర్తిగా పాతరేసిన కాంగ్రెస్ పార్టీని ఆ పాపం వెంటాడటం తథ్యమని కేటిఆర్ హెచ్చరించారు.

# హర్యానాలో ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయ్

- ప్రజల అభీష్టాన్ని బీజేపీ తారుమారు చేసింది
- ఫలితాలను అంగీకరించబోం
- కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, జైరాం రమేశ్



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కాగా.. 9 గంటలకల్లా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లలో ఆధిక్యంలో నిలిచింది. దాంతో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సంబరాలు మొదలయ్యాయి. అయితే గంటలోపే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 10 గంటల కల్లా బీజేపీ అనూహ్యంగా ఆధిక్యంలోకి వచ్చేయడం, ఆ తర్వాత తుది ఫలితాల్లోనూ బీజేపీ ఘన విజయం సాధించడం జరిగిపోయాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, జైరాం రమేశ్ ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను తాము అంగీకరించడం లేదని వారు తేల్చిచెప్పారు. ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని, ప్రజల అభీష్టాన్ని బీజేపీ తారుమారు చేసిందని ఆరోపించారు. మధ్యాహ్నం వరకు తాను ఈసీతో టచ్‌లో ఉంటూ మూడు జిల్లాల్లోని ఈవీఎంలపై ఫిర్యాదు చేసినట్లు జైరామ్ రమేశ్ తెలిపారు.హర్యానాలో ఫలితాలు పూర్తిగా అనూహ్యంగా, ఆశ్చర్యకరంగా ఉన్నాయని రమేష్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయి పరిస్థితికి ఇవి పూర్తి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఇది ప్రజాభీష్టాన్ని తారుమారు చేయడమేనని, ప్రజాస్వామ్య ప్రక్రియను నాశనం చేయడమేనని విమర్శించారు. ఉదయమే ఈసీ వెబ్ సైట్లో ఫలితాల సరళి అప్ డేట్ సరిగా జరగడం లేదంటూ జైరామ్ రమేశ్ ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఈసీ.. కాంగ్రెస్ ఆరోపణలు బాధ్యతారాహిత్యం అని పేర్కొంది. మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కూడా హర్యానా ఫలితాలు అనూహ్యంగా ఉన్నాయని అన్నారు.



# ఖాతా తెరిచిన ఆప్

**మొదటిపేజీ తరువాయి**

చేస్తూ సందడి చేశారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. మరోవైపు జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ - కాంగ్రెస్ కూటమి హవా కొనసాగిస్తోంది. 90 అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు గానూ ఎన్‌సీ కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. మొత్తం 48 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. 40 స్థానాలకు ఫలితం తేలింది. మరో ఎనిమిది స్థానాల్లో లీడింగ్‌లో కొనసాగుతోంది. బీజేపీ కేవలం 29 స్థానాలకే పరిమితమైంది. దీంతో జమ్ము కశ్మీర్‌లో త్వరలో కూటమి ప్రభుత్వం కొలువు దీరనుంది.

# సత్యమే గెలిచింది

- గెలుపు అనంతరం వినేశ్ ఫోగట్
- ప్రత్యర్థిపై 6,015 ఓట్ల తేడాతో గెలుపు
- ఈ దేశం నాకిచ్చిన ప్రేమను ఎప్పటికీ నిలబెట్టుకుంటాను

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జులనా అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ విజయం సాధించారు. వినేష్ ఫోగట్ తన సమీప ప్రత్యర్థిపై 6,015 ఓట్ల తేడాతో గెలుపొందారు. వినేశ్‌కు మొత్తం 65,080 ఓట్లు రాగా.. తన సమీప ప్రత్యర్థి యోగేశ్ కుమార్‌కు 59,065 ఓట్లు వచ్చాయి. గెలుపు అనంతరం తన విజయంపై వినేశ్ ఫోగట్ మొదటిసారి స్పందించారు. 'ఇది ఎల్లప్పుడూ దేశంలో పోరాట మార్గాన్ని ఎంచుకునే ప్రతి అమ్మాయి గెలుపు. మహిళల పోరాటం వృథా కాదు. సత్యమే గెలిచింది. ఈ దేశం నాకిచ్చిన ప్రేమను నేను ఎప్పటికీ నిలబెట్టుకుంటాను' అని అన్నారు. ఫలితాలపై ఇంకా క్లారిటీ రాలేదని, హర్యానాలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.వినేశ్ ఫోగట్ విజయంపై WFI మాజీ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కూడా మాట్లాడారు. 'ఆమె మన పేరును ఉపయోగించుకొని గెలిస్తే, దాని అర్థం మనం గొప్ప వ్యక్తులం. నా పేరుకు అంత శక్తి ఉంది. నా పేరుతో గెలవడం ద్వారా ఆమె పడవ దాటింది. కానీ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయింది' అని వ్యాఖ్యానించారు. అంతకుముందు బజరంగ్ పునియా మాట్లాడుతూ.. భారతదేశ బిడ్డ వినేశ్ ఫోగట్‌కు అభినందనలు. ఈ పోరు కేవలం ఒక్క జులనా సీటు కోసమే కాదు.. పార్టీల మధ్య కాదు. ఈ పోరాటం దేశంలోని బలమైన అణచివేత శక్తులకు వ్యతిరేకంగా జరిగింది. ఇందులో వినేశ్ విజేతగా నిలిచింది' అన్నారు

# సిఎం మాదిగలకు ద్రోహం చేస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి**



రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని వేగవంతం చేశారని నమ్మక ద్రోహం చేసి మాదిగలను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. సీఎం మాలలకు కొమ్ముకాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎంపై ఆరోపణాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో అంబేడ్కర్ విగ్రహాల నుంచి కలెక్టర్ కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ ట్యాంక్బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్‌బాగ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. సీఎం మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లుగా మాట్లాడుతూ ఆచరించకుండా మాలల పక్షాన నిలుస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగల నాలుగు సీట్లు తగ్గడానికి రేవంత్ రెడ్డే కారణమని దుయ్యబట్టారు. వివేక్, వినోద్ ఇద్దరు ఎమ్మెల్యేలుండగా వంశీకి ఎంపీ టికెట్ ఇచ్చారని ఆక్షేపించారు. వర్గీకరణ లేకుండానే బుధవారం 11వేల ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వబోతున్నారని విమర్శించారు. మాల సామాజిక వర్గానికి చెందిన మల్లిఖార్జున ఖర్గే, కొప్పుల రాజు ఆగ్రహానికి గురైె పదవి కోల్పోవాలా అని రేవంత్ రెడ్డి మాదిగ ఎమ్మెల్యేలతో అన్నారని అవసరమైతే త్వరలో ఆ ఎమ్మెల్యేల పేర్లు బయట పెడతానని స్పష్టం చేశారు. ఈ నెల 15వ తేదీన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో సమావేశమై భవిష్యత్ కార్యాచణపై చర్చిస్తామన్నారు.

# ఈడీ విచారణకు హాజరైన అజహారుద్దీన్

**మొదటిపేజీ తరువాయి**

అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ కేసుకు సంబంధించి అజారుద్దీన్‌ను ప్రశ్నించనున్న ఈడీ అధికారులు.. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎమ్ఎల్ఏ) కింద ఆయన స్టేట్ మెంట్ ను నమోదు చేయనున్నట్టుగా ఆ వర్గాలు పేర్కొన్నాయి.అయితే ఈ కేసులో అక్టోబర్ 3వ తేదీన విచారణకు హాజరుకావాల్సిందిగా అజారుద్దీన్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారు. అయితే విచారణకు హాజరయ్యేందుకు అజారుద్దీన్ సమయం కోరడంతో.. అక్టోబర్ 8వ తేదీన తమ ముందు విచారణకు హాజరుకావాలని ఈడీ అధికారులు తాజా సమన్లు జారీ చేశారు. ఈ క్రమంలోనే ఈరోజు అజారుద్దీన్ హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఇక, 202023 మధ్య హెచ్‌సీఏలో అక్రమాలు జరిగాయని ఉప్పల్ పోలీసు స్టేషన్‌లో పలు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలోనే 20 కోట్ల రూపాయల మేరకు హెచ్‌సీఏ నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తూ తెలంగాణ అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) దాఖలు చేసిన మూడు ఎఫ్ఐఆర్‌లు, ఛార్జ్ షీట్‌ల నుంచి మనీలాండరింగ్ కేసు విచారణ ప్రారంభమైంది. హెచ్‌సీఏలో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ గతేడాది నవంబర్‌లో సోదాలు నిర్వహించింది. ఇందుకు సంబంధించి హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అజారుద్దీన్ పాత్రపై దృష్టి సారించినట్టుగా ఈడీ వర్గాలు తెలిపాయి. అజారుద్దీన్ పదవీకాలంలో క్రికెట్ బాల్స్, బకెట్ చైర్స్, జిమ్ పరికరాలకు కొనుగోళ్లలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. గతంలో హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లు, అప్పటి సెక్రటరీ, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, తదితరులు.. ప్రైవేట్ పార్టీలతో కుమ్మక్కై, యథేచ్ఛగా వివిధ టెండర్లు, పనులను వారికి నచ్చిన విక్రేతలు/కాంట్రాక్టర్లకు మార్కెట్ ధరల కంటే ఎక్కువకు కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఈడీ అధికారులు.. హెచ్‌సీఏ మాజీ ఆఫీస్ బేరర్లకు చెందిన ప్రాంగణాలలో సోదాలు చేపట్టింది. హెచ్‌సీఏ మాజీ ఉపాధ్యక్షుడు శివలాల్ యాద్, కాంగ్రెస్ ఎమ్మెల్యే, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షుడు గడ్డం వినోద్, హెచ్‌సీఏ మాజీ సెక్రటరీ అర్షద్ అయూబ్, ఎస్ఎస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిట్ కంపెనీ కార్యాలయం, ఆ కంపెనీ ఎండీ సత్యనారాయణ నివాస ప్రాంగణంలో ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. ఇప్పటికే ఈ కేసులో పలువురిని ఈడీ అధికారులు విచారించారు. ఇక, గతేడాది తెలంగాణ పోలీసులు తనపై కేసు నమోదు చేసిన తర్వాత అజారుద్దీన్ స్పందించారు. తనపై వచ్చిన ఆరోపణలు అసత్యమని, ప్రేరేపితమైనవని పేర్కొన్నారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు తన ప్రత్యర్థులు చేస్తున్న స్టంట్ మాత్రమేనని అన్నారు.




# బిగ్ సీ ధమాకా ఆఫర్లు

**- గ్యాడ్జెట్స్, హోం అప్లయన్స్ కొనుగోళ్లపై ప్రత్యేక ఆఫర్**

**విశాలభారతి, హైదరాబాద్:** దసరా, దీపావళి పండుగ సందర్భంగా రిటైల్ విక్రయ సంస్థ బిగ్ సి ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ప్రతి కొనుగోలుపై ప్రత్యేక బహుమతులను అందిస్తున్నట్లుగా బిగ్ సి మేనేజింగ్ డైరెక్టర్ బాలు చౌదరి వెల్లడించారు. బిగ్ సిలో కొనుగోలు చేసే మొబైళ్లపై ఆఫర్లు వర్తిస్తాయని పేర్కొన్నారు. ప్రతి మొబైల్ కొనుగోలుపై నాలుగు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నట్లుగా తెలిపారు. అందులో భాగంగా రూ.10వేల మొబైల్ ప్రొటెక్షన్, రూ. 10 వేల వరకు క్యాష్ బ్యాక్, అదేవిధంగా రూ. 5999 విలువగల బహుమతీ, ఎలాంటి వడ్డీ లేకుండా జీరో డౌన్ పేమెంట్ తో నచ్చిన మొబైల్ ఫోన్ కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈ నాలుగు ఆఫర్లతో పాటు మరో నాలుగు ఆఫర్లను పొందేలా అవకాశం కల్పిస్తున్నట్లుగా తెలిపారు. ఒప్పో మొబైల్ కొనుగోలుపై రూ.10 లక్షల లక్కీ డ్రా, వివో మొబైల్ కొనుగోలు చేస్తే బైకు, మొబైల్ గెలుచుకోవచ్చని, రియల్ మీ మొబైళ్ళపై కారు, బైకు గెలుపొందవచ్చని, ఎమ్ఐ మొబైల్ కొనుగోలు ద్వారా కారు, బైకు, ఇతర బహుమతులను లక్కీ డ్రా ద్వారా గెలుచుకోవచ్చని తెలిపారు. డెబిట్ కార్డు ద్వారా జీరో ఇంట్రెస్ట్, జీరో డౌన్ పేమెంట్ సదుపాయంతో మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్ టాప్, ఏసి లను కొనుగోలు చేయవచ్చని, ప్రతి దసరా దీపావళి సందర్భంగా ఇలాంటి ఆఫర్లను వినియోగదారులకు బిగ్ సి అందించడం ఆనవాయితీగా వస్తుందని బాలు చౌదరి పేర్కొన్నారు. పండుగ ధమాకా ఆఫర్లను సద్వినియోగం చేసుకొని నచ్చిన మొబైల్‌లు, గ్యాడ్జెట్లను కొనుగోలు చేసి బహుమతులు పొందాలని సూచించారు.

## రేవంత్ నువ్వు సోషల్ మీడియా పిల్లలను చూసే భయపడుతున్నావ్

# నీకు కేసీఆర్ కావాలా?

**మొదటిపేజీ తరువాయి**

మమ్మల్ని దాటాలి కదా..? అని రేవంత్‌ను జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

**మొదటిపేజీ తరువాయి**



ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నిస్తే.. దాన్ని సోషల్ మీడియాలో పెట్టినందుకు యూట్యూబ్ జర్నలిస్టుల మీద కేసులు పెడుతున్నాడు. రేవంత్ రెడ్డి పిచ్చి కలలు కనకు. ఈ ప్రపంచంలో చాలా మంది నియంతలు పోయారు. రజాకార్ల దాడులకు కూడా ఈ తెలంగాణ ప్రజలు, రైతాంగం భయపడలేదు. నీలాంటి వాళ్లకు భయపడుతారా..? సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నవారిపై కేసులు నమోదు చేస్తే.. ప్రజలు ప్రశ్నించడం మానేస్తారు అనుకుంటే నీకు మించిన మూర్ఖుడు లేడు. లక్షల కోట్ల గొంతుకలు నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటాయి. తెలంగాణ ప్రజల ముందు మైకులు పెడితే.. నీ గురించి ఏమనుకుంటున్నారో తెలుస్తది. ఆ మాటలు విన్నాక నీకు అర్థం కాకపోయినా.. నీ కుటుంబ సభ్యులకు అర్థమైతదని జగదీశ్ రెడ్డి తెలిపారు.

పోలీసులు కూడా అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. పైస్థాయి అధికారులు కూడా చట్టాన్ని ఫాలో కావడం లేదు. జాగ్రత్తగా చట్ట ప్రకారం పని చేయండి. లేదంటే దెబ్బతినే ప్రమాదం ఉంది. సోషల్ మీడియా పిల్లలకు లుక్ అవుట్ నోటీసులా..? సిగ్గుండాలి కదా..? ఎయిర్‌పోర్టుల్లో అరెస్టు చేస్తారా..? ఎందుకు భయపడుతున్నవ్ రేవంత్ రెడ్డి.. మొదలే కాలేదు.. ముందుంది మొసళ్ల పండుగ.. ఎందుకు వణికిపోతున్నవ్ అప్పుడే రేవంత్ రెడ్డి.. సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టులు చేస్తే ఈ ప్రపంచం ప్రశ్నించడం మానేస్తుంది అని అనుకోవడం నీ మూర్ఖత్వం అని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు.

## ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరకు ఆహ్వానం



**ఆమనగల్లు, విశాల భారతి:** అంతర్జాతీయ స్థాయిలో అనేక సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్న శ్రీశ్రీ కళావేదిక త్వరలో నిర్వహించబోయే ప్రపంచ తెలుగు సాహితి కళాజాత కార్యక్రమంలో కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన జానపద గాయకురాలు బద్రిపల్లి అరుణకు ఆహ్వాన పత్రం అందింది. ఈనెల 19, 20 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్ హాలులో జరిగే 24 గంటల పాటు నిర్విరామంగా రికార్డు స్థాయిలో నమోదు చేసుకోబోయే కళా జాతర కార్యక్రమాలు నిర్వహిస్తారని అరుణ తెలిపారు. ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరలో కవి సమ్మేళనం సాహిత్య సదస్సులు రంగస్థలం పుస్తక ఆవిష్కరణలు సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక ప్రతినిధులు చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనటం తనకెంతో ఆనందంగా ఉందని జానపద గాయకురాలు అరుణ కోరారు.

## మంజూరైన ప్రభుత్వాసుపత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

- **గతంలో కడ్తాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1.43 కోట్లు మంజూరు**



**ఆమనగల్లు, విశాల భారతి :** ప్రజల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం గత ప్రభుత్వ హయాంలో స్థానిక మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, మంగళవారం కర్ణన్ ఐఏఎస్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు, తెలంగాణని స్థానిక నేతలు డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా తెలంగాణ వ్యాప్తంగా 42 ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు 66 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరు అయ్యాయని అన్నారు. ఒక కోటి 43 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపట్టాలని గతంలో ఉత్తర్వులు వెలువడ్డప్పటికిని ఎన్నికల నియమావళితో ఆసుపత్రి నిర్మాణంలో కొంత జాప్యం జరిగిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిని అనుసరించి ఉన్న కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ మేరకు ప్రభుత్వం వెంటనే మంజూరి అయిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ మంగల్ పల్లి నరసింహ, వార్డు సభ్యులు బాచిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు గురిగల్ల జంగమ్మ రామచంద్రయ్య, మూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గ మండపం వద్ద కుంకుమ పూజలు

- **భక్తులకు మహా అన్న ప్రసాదం ఏర్పాటు**
- **ఈనెల 11న మండపం వద్ద హోమం కార్యక్రమం**

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామంలో స్నేహ మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ భవానీ మాత మండపం వద్ద మంగళవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని అర్చకులు నాగయ్య శర్మ చేతుల మీదుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. దుర్గ మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజ చేస్తే కలిగే ప్రయోజనాలను అర్చకులు నాగయ్య శర్మ భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు నక్క స్వరూప మల్లయ్య కుటుంబ సభ్యులు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలకు సహకరిస్తున్న భక్తులకు, గ్రామప్రజలకు స్నేహమిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 11న శుక్రవారం ఉదయం 10గంటలకు మండపం వద్ద హోమం కార్యక్రమంతో పాటు అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు యూత్ సభ్యులు నక్క నాగరాజు తెలిపారు. గత 22సంవత్సరాలుగా స్నేహ మిత్ర యూత్ సభ్యులు చేస్తున్న దైవ కార్యక్రమాలను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ నాగేల్లి వకుళ లక్ష్మారెడ్డి, విగ్రహ దాత నాగేల్లి కలవ్వ, చందబోయిన సంపత్ యాదవ్, స్నేహ మిత్ర యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నక్క నాగరాజు, ఇనుగాల సుమంత్ రెడ్డి, గంజి శ్రీకాంత్, ఐరెడ్డి నరేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎలగందుల రాజు, కిరణ్, నక్క రాజేందర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ సేవలను వినియోగించుకోవాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ అన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ డాక్టర్లు జె. కిషన్ రావు, డా. మొహ్మద్ తహర్ మసూద్, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోనెల సంపత్, వనజ, బొల్లి సుమన్, గోపాల్ రావు, పద్మ, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్ క్రాంతి సతీష్ నరసింహ చారి పోశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ఆమనగల్లు, విశాలభారతి :** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయిన సంఘటన ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సూర్యలక్ష్మి కాటన్ మిల్లు సమీపంలో దుబ్బ గట్టు కొండపైకి మంగళవారం ఉదయం ఇద్దరు బాలురు సీతాఫలాలు కోసం వెళ్లగా అక్కడ గుర్తుతెలియని మృతదేహం వారికి కనిపించడంతో భయపడి గుట్ట నుండి కిందకు దిగి వారి కుటుంబ సభ్యులకు చెప్పారు. కుటుంబ సభ్యులు సైతం గుట్ట పైకి వెళ్లి మృతదేహాన్ని గమనించారు. ఈ సంఘటన పోలీస్ అధికారులకు తెలుపగా వెంటనే సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై వెంకటేష్ పోలీసు సిబ్బందితో కలిసి గుట్ట పైకి చేరుకొని గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు సీఐ ప్రమోద్ కుమార్ తెలిపారు. మృతుడు (35)ప్యాంటు, చొక్కా ధరించి ఉన్నట్లు, మృతదేహం పక్కన వాటర్ బాటిల్, మోనోసిల్ పురుగుల మందు, మృతదేహం తల దిండుగా అడుగుభాగాన బ్యాగ్ ను గుర్తించినట్లు సిఐ తెలిపారు. వారం రోజుల కిందటే వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని అక్కడ నుండి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతుడు ఎవరు మృతి గల కారణాలు ఏమిటని తెలియాల్సి ఉంది. మృతదేహం గుర్తుపట్టకుండా ఉండడంతో పోలీసులు ఆరా తీస్తున్నారు.



## రహదారుల మరమ్మతులు వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి, విశాల భారతి:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో దెబ్బ తిన్న రహదారులకు మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ.. ఇటీవల సంభవించిన వరదల కారణంగా దెబ్బ తిన్న రహదారులకు వేగంగా మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నేషనల్ హెల్త్ మిషన్, 15వ ఆర్థిక సంఘం కింద మంజూరు అయిన సబ్ సెంటర్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పూర్తి అయిన పనులకు బిల్లులు చెల్లించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన గ్రామ పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ యాదయ్య, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ప్రణాళికా అధికారి, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



## భూ సేకరణ పక్రియ వేగవంతం చేయాలి

- **అధికరణం ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి, విశాల భారతి:** నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో పాలమూరు రంగా రెడ్డి, కే.ఎల్. ఐ ఇతర రిజర్వాయర్ ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే పి.ఎన్., పి.డి స్టేజిలో ఉన్నవి గడువు ముగించే లోగా భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో తమ సిబ్బందితో సమీక్షిస్తూ, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటు భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. బొల్లారం, గోపాల్ దిన్నె, బుద్దారం, పెద్ద చెరువు భూసేకరతో పాటు బండరాయిపాకుల పునరావాస కేంద్రం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధితులకు పునరావాస కేంద్ర సమస్యలు ఉంటే పరిష్కార మార్గాలు అన్వేషించి పరిష్కారం చేయాలని సూచించారు. అవార్డు స్టేజీలో ఉన్న వాటికి వెంటనే అవార్డు పాస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ఉప కలక్టర్ భూసేకరణ ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, ఇరిగేషన్ ఎస్. ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ. ఈ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి. ఈ లు, సెక్షన్ సుపరిండెంట్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మైసిగండి మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

**ఆమనగల్లు, విశాలభారతి:** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారిని మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జవహర్ నాయక్, హీరాసింగ్, తుల సిరామ్ నాయక్, రాము, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో మెరుగైన వసతులు కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి, విశాల భారతి:** గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చే పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి సందర్శించారు. ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకం అయిన గోవర్ధన్ సాగర్ కలెక్టర్ కు స్వాగతం పలకగా, కలెక్టర్ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి గ్రంథాలయంలో ఉన్న సదుపాయలపై సిబ్బందితో ఆరా తీశారు. గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం, దిన పత్రికల సౌలభ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అసౌకర్యం కల్గకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కౌన్సిలర్లు, గ్రంథాలయం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## బాలా త్రిపురసుందరి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

**కల్వకుర్తి, విశాల భారతి** శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వడం జరిగింది. ఆలయ ట్రస్ట్ ఫౌండర్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ప్రాముఖ్యతను తెలియజేశారు. అమ్మను భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి శత్రువులను లేకుండా చేస్తుంది. ధనాధాయాన్ని పెంచుతుంది. ఆయుష్షును వృద్ధి చేస్తుంది. ఆరోగ్య బలాన్ని ఇస్తుందని అన్నారు. దేవాలయంలో ఉదయం అమ్మవారి సుప్రభాతం, అభిషేకం, ప్రాతఃకాల పూజలతో మొదలుకొని రెండు పర్యాయాలు సామూహిక కుంకుమార్చనలు, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా, లలితా సహస్ర నామాలు పఠించడం జరిగింది. అనంతరం శ్రీ శివానంద స్వామి పీఠాధిపతులు, సద్గురు శ్రీ నిత్య శుద్ధానంద స్వామి క్షేత్రము, శ్రీ రామదూత ఆశ్రమం వారిచే ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. వాసవి క్లబ్స్ వారిచే వెల్ బేబీ షో ఏర్పాటు చేసి చిన్నారులకు బహుమతుల ప్రదానం చేశారు. నవకన్యల పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ, విచ్చేసిన భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలచె దాండియా, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్, వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, ఆర్యవైశ్య సంఘం, అవోప అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



## బెజగం నర్సయ్య భౌతిక దేహానికి నివాళులు

- **ఆర్థిక సాయం అందజేసిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్**

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బెజగం నర్సయ్య అనారోగ్యంతో సోమవారం మరణించగా దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మంగళవారం వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మూడు వేల రూపాయలతో పాటు యాభై కేజీల బియ్యాన్ని అందజేసారు. వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నూరు రాంబాబు, నాయకులు పెద్ది శ్రీను, చిరునాగు ఐలయ్య, కౌడగాని సోమ నరసయ్య, పంతం రవి, మాసంపల్లి మహేందర్, రంగు శ్రీను, పెద్ది రమేష్, కాసాని యాదగిరి, ఇంగే బిక్షం, గుమ్మడిపల్లి యాదగిరి, హసనాల కౌరాజి, బూడిది వీరయ్య, బూడిది రాములు, సుడిగాలి అంజయ్య, కావటి కొమురయ్య, మైనాల అశోక్, ఎండి యాకూబ్ పాషా, ఇంగే నాగేష్, పెద్ది ఎల్లా గౌడ్, అప్పిడి నరసింహారెడ్డి, గుమ్మడివెల్లి శ్రీనివాస్, భాషిపాక భాస్కర్, కాడబోయిన విక్రమ్, బాష్పాక ఎల్లయ్య, ఈరెంటి యాదగిరి, తదితరులున్నారు.



## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శ

- **మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం, అప్పిరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉప్ప సర్పంచ్ సునీతనర్సింగరావు తమ్ముడు మహేందర్సరిత కుమార్తె నాగంపెల్లి లిఖిత(18) బ్రెయిన్ ట్యూమర్ తో గత 5రోజుల క్రితం మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం వారి ఇంటికి వెళ్లి లిఖిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాం రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్, సీనియర్ నాయకులు మహ్మద్ ఖాసిం, మైదాం జోగేశ్వర్, ఏల సుందర్, కాంటూరి సత్యం, వంగ అర్జున్, పాము మోహన్, ఉసిరిపెల్లి కొండాజీ, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషీపెల్లి యాకయ్య, లొనే మహేందర్, కౌడగాని ప్రభాకర్, పులిగిల్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

- **సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఏసిపి రాజు**



**ఆమనగల్లు, విశాలభారతి :** మాడ్గుల మండలం పాత బ్రాహ్మణపల్లి గ్రామంలోని జెల్ల లింగమ్మ పండుగ నేపథ్యంలో ఎర్రమట్టి సేకరించడం కోసం తన ఇంటి నుండి ఊరి పొలిమేర నుండి ఇర్విన్ వైపు వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తి మెడలో నుంచి చైన్ దొంగలించినట్లు సి ఐ జగదీష్ తెలిపారు. బాధితురాలు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పండగ నేపథ్యంలో ఎర్రమట్టి కోసం జెల్లలింగమ్మ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వెళుతుండగా గుర్తు తెలియని కోళ్ల రవాణా వాహనం ఇర్విన్ గ్రామం వైపు వెళుతుండగా డ్రైవర్ వాహనం అపి ఆమె దగ్గరకు వచ్చి నీళ్లు అందుబాటులో ఉన్న స్థలం కావాలని అడుగుతు మెడలో ఉన్న తులం బంగారం లాక్కొని వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భాదితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, సిసిఎస్ బృందంతో పాటు బ్రాహ్మణపల్లి, ఇర్విన్ లో గల సీసీ కెమెరాలు పరిశీలించడం జరిగిందని, సంఘటన స్థలాన్ని ఏసిపి రాజు సందర్శించినట్లు ఎస్ ఐ తెలిపారు.



# ఆర్భాటంగా బతుకమ్మ సంబరాలు

- ఆడిపాడిన ఆడపడుచులు

**విశాలభారతి, కంటోన్మెంట్ :**బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ రాష్ట్ర పండగను సంతోషంగా నిర్వహిస్తున్నారు. కంటోన్మెంట్ నియోజికవర్గం శివాజీనగర్‌లోని శివాజీనగర్ వాసులు వేడుకలను నిర్వహించారు.ఐదవ రోజు నవరాత్రి ఉత్సవాల్లో శివ భజనతో భక్తులు అమ్మావారిని ఆరాదించారు. స్థానిక మందిరం సమీపానికి చేరుకున్న భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని ఆరాధించారు.భజనల్లో నీలిమ అండ్ గ్రూప్ కళాకారుల కోల్లాటంకు స్థానికులు మంత్రముగ్దులయ్యారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ కొంతం దీపిక ముఖ్యఅతిదిగా పాల్గొన్ని కోలాటంతో ఆకట్టకున్నారు. కోలాటంలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. కోలాటం అనంతరం కోలాటం బృందాన్ని శాలువా, మొమెంటోలతో సత్కరించారు. ఇక వేడుకల్లో నిర్వహాకులు వినోదాన్ని పంచారు. ఒకవైపు భక్తి మరో వైపు ఆటలతో స్పాట్ గేమ్‌లను నిర్వహించి అందరిని ఆశ్చర్యపరిచారు. పోటీల్లో పాల్గొన్నమహిళలను, పిల్లలను ప్రోత్సహించడానికి ప్రత్యేకమై బహుమతులు అందించారు. ఇకపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఆటపాటల్లో చురుగా ఉన్నవారికి గుర్తించిన వారికి సైతం బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు ఇతర కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దోమడుగులో వైభవంగా దేవి నవరాత్రి పూజలు

- శ్రీ మహాలక్ష్మి దేవి అవతారాన్ని దర్శించుకున్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు,విశాలభారతి** గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మ వారి పూజ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.



# మరిన్ని ఆవిష్కరణలు చేయండి

- ద్వితీయ వార్షికోత్సవంలో జీ-ఎలక్ట్రా క్లబ్ సభ్యులకు కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ శాస్త్రి సూచన
- ప్రాజెక్టు ఎక్స్ పో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాల ప్రదానం
- వెబ్ సైట్ ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి:** గీతంలోని విద్యార్థి క్లబ్బులలో ఎంతో ప్రభావశీలంగా నడుస్తున్న జీ ఎలక్ట్రా క్లబ్ మరిన్ని ఆవిష్కరణలు చేసి మరింత ఉజ్వలంగా ప్రభవించాలని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్‌కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి అభిలషించారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలోని జీఎలక్ట్రా క్లబ్ ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. సాంకేతిక ఆవిష్కరణల పట్ల మక్కువను పెంచడం, గాడ్జెట్ల ఆటోమేషన్ లో పురోగతిని అన్వేషించడంతో పాటు, నూతన సాంకేతికతలను స్వీకరించడం లక్ష్యంగా ఈ క్లబ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీఎలక్ట్రా కొత్త వెబ్ సైట్ ను స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవిలతో కలిసి ప్రొఫెసర్ శాస్త్రి ఆవిష్కరించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన 22 సాంకేతిక ప్రదర్శనలలో అత్యుత్తమమైన వాటిని అవార్డులను అందజేశారు. ప్రాజెక్టు ఎక్స్ పో విజేతలకు ప్రశంసా పత్రాలను, మెమొంటోలను ప్రదానం చేశారు. గీతం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జీఎలక్ట్రా విద్యార్థులను అభినందించారు. టెరిటోరియల్ ఆర్మీ నుంచి జాతీయ బహుమతి గ్రహీత ప్రణవ్ ను వారంతా ప్రత్యేకంగా ప్రశంసించారు. గీతంలోని అత్యంత చురుకైన క్లబ్ లలో ఒకటిగా జీఎలక్ట్రాను డాక్టర్ మాధవి అభివర్ణించారు. ఈ క్లబ్ సభ్యులు ఏ పోటీకి వెళ్లినా అవార్డులతో తిరిగొస్తారని డీవీవీఎస్ఆర్ వర్మ ప్రశంసించారు. తొలుత, జీఎలక్ట్రా అధ్యక్షుడు పల్లె దీపక్ వార్షిక నివేదికను సమర్పించగా, అధ్యాపక సమన్వయ కర్తలు ఎం. నరేష్ కుమార్, డాక్టర్ డి.అనితలు సమన్వయం చేశారు.



# ప్రతి ఒక్కరు దుర్గామాత ఆశీస్సులు పొందాలి

- తిరుమణి పాపయ్య
- బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీదేడు PACS డైరెక్టర్

**చింతపల్లి, విశాల భారతి** ప్రతి ఒక్కరూ దుర్గామాత ఆశీస్సులు పొందాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీదేడు గ్రామ పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య అన్నారు. తీదేడు గ్రామంలో రామాలయం వద్ద దుర్గామాత నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.vఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుర్గమ్మ ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

**వనపర్తి, విశాల భారతి::** బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి జిల్లా కేంద్రంలోనీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని సందర్శించారు. సఖి కేంద్రంలో సౌకర్యాలు, సమస్యలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రంలో నమోదైన కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇప్పటి వరకు సఖి కేంద్రంలో మొత్తం ఎన్ని కేసులు నమోదయ్యాయని కలెక్టర్ ప్రశ్నించగా, సిబ్బంది స్పందిస్తూ 1980 నమోదు కాగా, వాటిలో 1860 పరిష్కారం అయినట్లు తెలిపారు. 120 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ముగ్గురు ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ ..బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు



అన్ని మతాలకు సంబందించిన పెళ్లిళ్లు జరిపించే పెద్దలతో సమావేశం యేర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను జరిపించడం చట్టరీత్యా నేరమని వారికి తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయనే సమాచారం ముందస్తుగా తెలుసుకొని, బాధితులను రక్షించి సఖి కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. పెద్దలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. వరకట్నం, గృహహింస వేధింపుల గురించి వచ్చే ఫిర్యాదుల విషయంలో బాధ్యులకు కౌన్సిలింగ్ చేయాలని సమస్య పరిష్కారం కాని పక్షంలో పోలీసు స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్న సైన్స్ కిట్లను తిలకించి వాటి సమాచారాన్ని తెలుసుకున్నారు.

**బాల్య వివాహాలపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 1098**

బాల్య వివాహాలు లేదా బాలలకు సంబంధించిన ఇతర సమస్యలపై ఫిర్యాదులకు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 పై అందరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా సమస్యలు దృష్టికి వచ్చిన పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు గృహ హింసకు సంబంధించి 181 టోల్ ఫ్రీ నెంబర్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి లక్ష్మమ్మ ఆర్.డి.ఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, డిసిపీవో రాంబాబు, తహశీల్దార్ రమేష్ రెడ్డి, సీఏ కవిత, సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.



# 'యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:**యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్ గౌడ్ పర్యవేక్షణలో క్యూస్ సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అనురాధ రాంరెడ్డి, అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ జాబ్‌మేళాకు యువతులు అధిక సంఖ్యలో తరలిరావడం శుభ పరిణామమన్నారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో అనేక కంపెనీలు ఏర్పాటు అవుతున్నాయని, ఆదిభట్ల, కొంగర కలాన్‌లో పలు సంస్థలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. అందుకు అనుగుణంగా రాబోయే రోజుల్లో ఇలాంటి జాబ్‌మేళాలు మరిన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ కసిరెడ్, సీఐ అశోక్ రెడ్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, నక్క శివలింగంగౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ చారి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా, నాయకులు బొక్క వంశీధర్‌రెడ్డి, డా.రాగ్యానాయక్, రంగా కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి దేవి హోమంలో మాజీ స్పీకర్ మధుసూదన్ చారి

**ఎల్బీనగర్,విశాలభారతి:**శ్రీదేవి శరన్నవరాత్రులు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని వనస్థలిపురం ప్రశాంతి నగర్ కాలనీలోని శ్రీ కనకదుర్గా అమ్మవారి దేవాలయానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి విచ్చేచి ఆలయంలో 16వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మహాలక్ష్మి దేవి హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ శ్రీ కనకదుర్గ దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ సంరెడ్డి భుజంగ రెడ్డి, పిన్నింటి పద్మా రెడ్డి ,బూడిద యుగంధర్ రెడ్డి, కొండ వీరేశలింగం, రామస్వామి కృష్ణారెడ్డి ,విజయ అగర్వాల్ ,బాదం జగదీశ్వర్, బరగడ రామ్మోహన్ రావు, బూడిద జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



# చిలుక మధుసూదన్ రెడ్డి ని సన్మానించిన ఉప్పల

**ఎల్బీనగర్,విశాలభారతి:**గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ గా నియమితులైన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి ని మంగళవారం తన నివాసంలో TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఇంటికి అల్పాహార విందు కి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ని ప్రత్యేకంగా సన్మానించి జ్ఞాపిక ను అందచేయడం జరిగింది. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ చైర్మెన్ గా గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ బలోపేతానికి కృషి చేయాలని రాజకీయంగా ఇంకా మరెన్నో పదవులు పొందాలని ఆయన అన్నారు.

# దుర్గాదేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు

**సూర్యాపేట, విశాల భారతి** కనక దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మాప్రచార సభ జిల్లా అధ్యక్షులు రంగు ముత్యం రాజు అన్నారు. మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ బ్రాహ్మణ వీధిలో ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవి విగ్రహం వద్ద ఎం రఘువరన్ చర్యలు ఆధ్వర్యంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని, రైతు లకు పాడి, పంటలు బాగా పండి సుబిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారు లక్ష్మి దేవి అవతారంలో పూజలు అందుకున్నారు. 156 డజన్ల గాజులతో ఏర్పాటు చేసిన గాజుల మాలను



అమ్మవారికి మండపం నిర్వాహకులు సమపర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ప్రముఖ పూజార్లు వరదా చార్యులు, ఎం రఘువరన్, ఎం సారిక, రంగు స్వాతి, సాయి ప్రీతి, మణి దీప్తి తదితరులు ఉన్నారు.

# ఆర్.టి.ఐ మండల అధ్యక్షునిగా మనోహర్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**సమాచార హక్కు చట్టం యాక్టివిటీ సొసైటీ రామచంద్రపురం మండల అధ్యక్షునిగా మనోహర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మనోహర్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. రామచంద్రపురం మండల పరిధిలో సమాచార హక్కు చట్టం 2005 ఉపయోగాలను ప్రజలకు వివరించి సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వ పనులు, నిధుల నిర్వహణపై ఎప్పటికప్పుడు తాము సమాచారం తీసుకుంటామని చెప్పారు. రామచంద్రపురం మండలం అధ్యక్షుడిగా తన నియా



మకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా ఆర్థిక కార్యవర్గాలకు మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# కమ్మగూడలోని స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి

**తుర్కయంజాల్, విశాలభారతి:** అబ్దుల్లాపూర్ మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని సర్వేనెంబర్ 212/1లో స్మశాన వాటిక కోసం కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని, వెంటనే హద్దులు గుర్తించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ తుర్కయంజాల్ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 212లో గత 15 సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులు, స్థానిక పాలకవర్గాలు సుందరయ్య కాలనీ, ఇందిరమ్మ కాలనీ లక్ష్మీ నగర్ కాలనీ, కమ్మగూడలోని వివిధ కాలనీలలో బడుగు బలహీన వర్గాలు, నిరుపేద కుటుంబాలకు స్మశాన వాటిక కోసం స్థలాన్ని కేటాయించిందని పేర్కొన్నారు. ఈ స్థలం కోసం ఆనాడు సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సీపీఎం పోరాటం ఫలితంగా సర్వేనెంబర్ 212లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక కోసం కేటాయించారని, కానీ దానికి సంబంధించి కాంపౌండ్ వాల్ నిర్మించి, భూమిని రక్షించే దాంట్లో అత్యంత నిర్లక్ష్యం వహించారని అన్నారు. దాని ఫలితంగా అనేక మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇప్పటికే సుమారు ఎకరానికి పైగా అన్యాక్రాంతం చేశారని, ఆక్రమణలు చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ భూమిని వెంటనే రీ సర్వే నిర్వహించి హద్దులను గుర్తించి, కాంపౌండ్ వాల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి. జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్, ఇ.నరసింహ, నాయకులు ఎం.సత్యనారాయణ, ఐ. భాస్కర్, ఐ. కృష్ణ, బి. శంకరయ్య, బడుగు మాల్యాద్రి, సత్యనారాయణ, పొట్టేలు శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.




# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన పృథ్వీ రెడ్డి, నాయకులు

**దేవరుప్పుల, విశాల భారతి** తొర్రూరులో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయి స్టేజి కూలిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిని ఓయూజాక్ నేత ఇప్ప పృథ్వీ రెడ్డి కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి పాలకుర్తి రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని, జనవరిలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచేందుకు దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. ఝాన్సీ రెడ్డిని కలిసిన వారిలో పృథ్వీ రెడ్డితో పాటు పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, కొడకండ్ల మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీవాణి, సింగరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు కొండా మల్లారెడ్డి, నీర్మాల గ్రామ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి, రామరాజుపల్లి గ్రామ అధ్యక్షుడు పురుషోత్తం, నీర్మాల కంటెస్టెడ్ సర్పంచ్ వడ్లకొండ ప్రశాంత్, సింగరాజుపల్లి కంటెస్టెడ్ సర్పంచ్ నల్ల యాదగిరి, యువజన నాయకుడు తాళ్లపెల్లి వేణు, రాపాక లక్ష్మణ్, గిరిజన నేత జాటోత్ చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

# "తెలంగాణ ప్రజా ఫ్రంట్" 15వ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయండి

- ఇప్ప పృథ్వీ రెడ్డి

**దేవరుప్పుల విశాల భారతి** రేపు జరగబోయే తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు ఇప్ప పృథ్వీ రెడ్డి పిలుపునిచ్చారు. అక్టోబర్ 9, 2010 న గద్దర్ అధ్యక్షతన ఏర్పడిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ మిలిటెంట్ పోరాటాల ద్వారానే తెలంగాణ సాధ్యమవుతుందనే ఆలోచనతో తెలంగాణ ఉద్యమంలో, ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజాస్వామిక తెలంగాణ కోసం మాట్లాడుతున్న ఫ్రంట్ పైన కెసిఆర్ తీవ్ర నిర్బంధం ప్రయోగించి అనేకమంది కార్యకర్తలు, నాయకులను కేసులు, జైళ్ల పాలు చేసారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అప్రజాస్వామిక విధానాల వల్లే ఓటమి పాలయిందని ఇప్పటికీ



అహంకారపూరిత మాటలు తగ్గలేదని విమర్శించారు. రేపటి ఆవిర్భావ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాసీం, పౌరహక్కుల సంఘం నేత గడ్డం లక్ష్మణ్, ప్రజాస్వామిక రచయిత్రుల సంఘం నుండి కాత్యాయనీ విద్మహే, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ వివిధ అంశాల పైన ప్రసంగిస్తారని, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# సంస్కృతి , సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ కే. శశాంక

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**ప్రకృతిలో లభించే పూలతో దేవతను చేసి పూజించే వేడుక "బతుకమ్మ పండుగ" సంస్కృతి , సాంప్రదాయాలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ సమీకృత జిల్లా కార్యాలయాలయ ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పండుగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్ఓ సంగీతలతో కలిసి పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమని, సేకరించిన పూలతో అందంగా బతుకమ్మను పేర్చి పూజిస్తారని తెలిపారు. తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రత్యేకత సంతరించుకుందని తెలిపారు. మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే కార్యక్రమం బతుకమ్మ పండుగ అని అన్నారు. మన సంస్కృతిని సాంప్రదాయాలను పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలని అన్నారు. బతుకమ్మ పండుగను మహిళలంతా ఒకచోట చేరి తొమ్మిది రోజులపాటు సంతోషంగా అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగని అన్నారు. విజయ దశమి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, సిపిఓ సౌమ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, పిడి మెప్మా, రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మాల్ రాకతో దివాలా తీస్తున్న వస్త్ర వ్యాపారాలు

- మణుగూరుకి జీవి మాల్ రాకతో మూత పడ్డ పలు దుకాణాలు
- మౌనంలో రెవెన్యూ, గ్రామపంచాయతీ, విద్యుత్, ఆర్అండ్ బి శాఖ అధికారులు
- పార్కింగ్ తో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాలు
- అభివృద్ధికి వక్రభాష్యం పలికిన మాల్ అధినేత
- అసహనం వ్యక్తం చేస్తున్న మణుగూరు ప్రజలు





**మణుగూరు, విశాలభారతి**'మణుగూరు పట్టణం ఒకనాడు సింగరేణి ఉద్యోగస్తులు వ్యాపారస్తులతో కలకలలాడింది. అండర్ గ్రౌండ్లో పోయి ఓసీలు రాకతో సింగరేణి ఉద్యోగుల రిక్రూట్మెంట్ లేక నానాటికి మణుగూరు పట్టణంలో జనాభా తగ్గిపోతుంది. ఓపెన్ కాస్ట్ ను సైతం యాంత్రీకరణ చేయడంతో సింగరేణిలో రిక్రూట్మెంట్ తగ్గిపోయింది. దీని ప్రభావం మణుగూరు పట్టణంలో ఉన్న చిన్న పెద్ద అనే తేడా లేకుండా అన్ని వ్యాపారాలపై పడ్డాయి. మణుగూరు పట్టణానికి తెలంగాణ రాష్ట్రంలోని జీ వి మాల్ రావడంతో మణుగూరు పట్టణంలోని వ్యాపారస్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అయితే గిరిజన చట్టాలకు విరుద్ధంగా ఈ షాపింగ్ మాల్ నిర్మాణం జరిగిందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో గిరిజన ఎమ్మెల్యేనే ప్రారంభోత్సవానికి రావడంతో గిరిజనేతర పెద్దలు తమ పవర్ నీ నిరూపించుకుంటున్నారు. ఆ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిరిజన ఎమ్మెల్యే హాజరు కావడం పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. షాపింగ్ మాల్ నిర్మాణం పై వివాదం ఉండడంతో ఎదుర్కొనే ఆరోపణలపై పార్టీ శ్రేణులు తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన షాపింగ్ మాల్ రాత్రికి రాత్రి పూర్తి అవ్వలేదని కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు, పార్టీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు చూస్తుండగానే నిర్మాణం జరిగిందని అక్రమం అయితే వారెందుకు అడ్డుకోలేకపోయారని నిర్మాణదారులు ప్రశ్నిస్తున్నారు. గిరిజన చట్టానికి వ్యతిరేకంగా షాపింగ్ మాల్ నిర్మిస్తే రెవెన్యూ, గ్రామపంచాయతీ, విద్యుత్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని మణుగూరు చిరు వస్త్ర వ్యాపారులు మండిపడుతున్నారు. ఈ షాపింగ్ మాల్కు పార్కింగ్ సమస్య కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని స్థానికుల నుంచి పలు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అట్టహాసంగా సోమవారం నాడు ప్రారంభించిన జీవి మాల్ ప్రారంభోత్సవానికి సినీ యాక్టర్ అనసూయ అతిథిగా పాల్గొన్నారు. ఆమెను చూడటం కోసం జనాలు గుంపుగా రావడంతో మణుగూరు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. అత్యవసర సేవల కోసం వెళ్తున్న అంబులెన్స్ సైతం నిలిపివేసి మాల్ ప్రారంభోత్సవానికే ప్రాధాన్యతని ఇవ్వడం విమర్శలకు దారితీస్తోంది. సినీ ప్రముఖులను సైతం ఆహ్వానించారు, ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ అసలే విస్తీర్ణనకు ప్రధాన రహదారిపై జీవి మాల్ ప్రారంభోత్సవ నిర్వాహకులు అతిధులు సాగించిన హంగామాతో ప్రజల అవస్తలు ఎదుర్కొన్నారు, ట్రాఫిక్ ను వారిష్టారాజ్యాంగా నిలిపివేసి వాహనదారులను ఇక్కట్లకు గురి చేయడం పట్ల సర్వత్ర అగ్రహం వ్యక్తం అవుతోంది. అదే దారి గుండా అత్యవసర పరిస్థితుల్లో వెళ్తున్న అంబులెన్స్ ను నిలిపివేయడం ఏమిటనే ఆందోళన ప్రజల్లో నుంచి వ్యక్తమవుతోంది. అంబులెన్స్ కు దారి ఇవ్వడం కంటే మాల్ ప్రారంభోత్సవానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మణుగూరుకి ఇంకా ఎన్నో వ్యాపార సంస్థ లు రావాలని అప్పుడే మణుగూరు ఇంకా అభివృద్ధి చెందుతుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు అన్నారు. దీంతో ఒక్కసారిగా జనాలు అవాక్కయ్యారు.ఇప్పటికే అన్ని విధాలుగా అభివృద్ధి కుంటుపడుతున్న మణుగూరులో సామాన్య, మధ్యతరగతి వ్యాపారాలు దివాలా తీస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. చిరు వ్యాపారులని మరింత పాతాళానికి తొక్కెందుకే కొందరు ప్రముఖులు మాల్ సంస్కృతి శ్రీకారం చుట్టడం పట్ల పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్పొరేట్ వ్యాపారాలతో తమ వ్యాపారాలు నాశనమవుతాయని, ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారులకు ప్రభుత్వం అండగా నిలవాలని, లేకుంటే చావే శరణ్యం అని మణుగూరు పట్టణ వస్త్ర వ్యాపారులు తమ గోడును వెళ్లబోస్తున్నారు.



# బతుకమ్మ వేడుకల్లో డాక్టర్ మురళీధర్

- అన్ని పండుగల్లో బతుకమ్మ ఎంతో ప్రాముఖ్యమైంది
- డిఎం హెచ్ ఓ డామురళీధర్

**మరిపెడ, విశాలభారతి:** అన్ని పండుగల్లో బతుకమ్మ ఎంతో ప్రాముఖ్యమైందని డిఎంహెచ్ ఓ డా.మురళీధర్ అన్నారు. మరిపెడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారి గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డా.మురళి దర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది తో కలిసి బతుకమ్మ ఆట పాటలలో పాల్గొన్నారు. మహిలల్లో చైతన్యం పెరిగి అందరూ కలసిమెలసి ఆనందంగా ఉండటానికి, ఈ పండుగ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ ఎన్ మంగమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి సూపెర్వైసోర్ సుదర్శన్, లక్ష్మి, మాధవి, స్టాఫ్ నర్స్ లు ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



**బాల్కొండ, విశాల భారతి** రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన ఘటన భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. భీమ్‌గల్ ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం డ్రైవర్ మొహమ్మద్ అఫ్రోజ్ తన టాటా ఎసి వాహనాన్ని అతివేగంగా ఆజాగ్రత్తగా నడుపుకుంటూ భీమ్‌గల్ నుండి సిరికొండకి వెళుతున్నారు. అదే సమయంలో భీమ్‌గల్ పట్టణంలోని నందిగల్లీ కాలనీ చెందిన బాలుడు తోపారం నిశ్వంత్(7) నందిగల్లీ దగ్గర రోడ్ దాటుతున్న సమయంలో మొహమ్మద్ అఫ్రోజ్ తన టాటా ఎసి వాహనంతో ఢీకొట్టడంతో బాలుడి తలకి బలమైన గాయాలయ్యాయి. వైద్యం కోసం అర్మూర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. మార్గమధ్యలోనే బాలుడు మృతిచెందినట్లు డాక్టర్ ధ్రువీకరించారని తెలిపారు. మృతుని తల్లి తోపారం వనిత ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.



# నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి,విశాల భారతి:** కూకట్పల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో కైత్లపూర్ లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారిని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# యువత తెలంగాణ సంస్కృతిని కొనసాగించాలి

- నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు

**సూర్యాపేట, విశాల భారతి** నేటితరం యువత తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేలా కొనసాగించాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిలా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి కార్యాలయ ఆవరణంలో పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్లు లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పండుగలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. తెలంగాణ పండుగల ప్రత్యేకతను చాటి చెప్పిందుకు ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలు ఆయా దేశాల్లో బతుకమ్మ సంబరాలను నిర్వహించుకోవడం హర్షణీయమన్నారు. అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు, ఉద్యోగులు, ప్రజలకు ముందస్తు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శివధరం తేజ, డీఈలు రమేష్, శ్రీనివాస్ రావు, హరికృష్ణ, చంద్రశేఖర్, రామకృష్ణ, నగేష్, ఏఈలు భూక్య పాండు నాయక్, స్వప్న, మమత, మల్సూర్, రవికిరణ్, లింగయ్య, ఉదయ్ కిరణ్, యుడిసి ఫని, జూనియర్ అసిస్టెంట్ సతీష్, మహిళా ఉద్యోగులు సుస్మిత, హారిక, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక శక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు

- పేరూరు ఎస్సై

వాజేడు, విశాలభారతి: అసాంఘిక శక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామా ప్రజలు ఎవరు కూడా అసాంగిక శక్తులకు మావోయిస్టులకు సహకరించవద్దు సహకరించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గతంలో మావోయిస్టులకు సహకరించిన వారిని పోలీస్ స్టేషన్ కి పిలుపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



# హక్కుల నేత బాలగోపాల్ ఆశయాలు సాధిద్దాం

**కోదాడ, విశాలభారతి:** మానవహక్కుల మహాయోధుడు డాక్టర్ బాలాగోపాల్ వర్ధంతి సభను సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు మాట్లాడుతూ మానవ హక్కుల నేత డాక్టర్ బాలాగోపాల్ అనంతపురంలో పుట్టినా తెలంగాణానే తన కార్యక్షేత్రాన్ని ఎన్నుకొని చివరిదాకా రెండు ప్రాంతాల ప్రజల హక్కుల కోసమే కాకుండా భారత దేశంలో ఎక్కడ ప్రజల హక్కులు ఉల్లాంగహించబడుతుంటయో ఆక్కడికి పర్యటించారని అన్నారు. కాశ్మీర్, కల్లోలలం వంటి పుస్తకాకాలను ప్రచురించాడు అని అన్నారు. వరంగల్ ఆర్ఈసి నుండి డాక్టరేట్ పట్టా పొందిన బాలాగోపాల్ రీడర్ గా పని చేస్తూ విప్లవొద్యమాన్ని, మానవహక్కుల్ని అధ్యయననం చేస్తూ ఉండటం వల్ల తన పని విధానానికి అడ్డంకిగా భావించి, న్యాయవాద కోర్సు పూర్తి చేసి ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తి కాలపు హక్కుల కార్యకర్తగా మారారు అని తెలిపారు. బుట్టకపు ఎన్కౌంటర్లను నిజానిర్ధారణ చేసి అధికారుల శిక్ష పడేట్లు చేసాడు. ఇతర ఇతర సామాజిక వర్గలా హక్కులు బలి పేడుతున్నపుడు వారి గొంతుకను తన గొంతు ద్వారా బలంగా వినిపించుడాడు అని అన్నారు. మాదిగల వర్గీకరణ న్యాయమైనదాంటుంటూ వ్రాసిన వ్యాసమే సుప్రీం కోర్ట్ నుంచి తీర్పు బాలగోపాల్ ప్రతిభకు తర్కానం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, కో కన్వీనర్ బంగారు నాగమణి, పాకానాటి రాఘవారెడ్డి, నారాయణ స్వామి, బడుగుల సైదులు,రాపర్తి రామనరసయ్య, మస్తాన్, మల్లయ్య, బద్దం అప్పిరెడ్డి, తోట కిరణ్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మిగా దర్శనమిస్తున్న కనకదుర్గమ్మ



**మరిపెడ, విశాలభారతి:** మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో నాలుగు కాళ్ళ మండపంలో దుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సముద్రాల లక్ష్మినరసింహ చార్యులు మాట్లాడుతూ అమ్మవారికి రూ.50 నుంచి మొదలుకొని రూ 500 నూతన కరెన్సీ నోట్లతో వివిధ రూపాల్లో మలిచి మండపంలో అలంకరించారు. 21 మందితో భవాని దీక్షని ( మాల) స్వీకరించి అత్యంత నిష్టగా అమ్మవారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజించారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు దుర్గమ్మ వారు. శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మ వారు అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజిస్తారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పిస్తారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు, దుర్గమ్మ వారు, శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ రోజు అమ్మవారికి గులాబీ రంగు వస్త్రంతో అలంకరిస్తారు. బెల్లముతో చేసిన క్షీరాన్నాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు అమ్మవారిని లక్ష్మి అష్టోత్తర శతనామావళి, లక్ష్మి అష్టకంతో భక్తులు పూజిస్తే విశేష ఫలితాలుంటాయని శాస్త్ర పండితులు చెప్తున్నారు. ఇప్పటికే గత ఐదు రోజులు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. ఈ రోజు ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమ: అని మంత్రం చదివినా చాలు అమ్మవారు అనుగ్రహిస్తారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పువ్వాడ హరి ప్రసాద్ దంపతులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బల్దియా పై కాంగ్రెస్ ఫోకస్

- పట్టుసాధించేందుకు ప్రయత్నాలు
- నాగులు భాగాలుగా గ్రేటర్ హైదరాబాద్
- మున్సిపల్ ఎన్నికల్లో హస్తం హవాకోసమే

విశాలభారతి,సిటి బ్యూరో







అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారంలోకి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు, అధికారంకు జైకొట్టారు.దీంతో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షానికే పరిమితమైంది. రాష్ట్రమంత హవా చాటిన కాంగ్రెస్, గ్రేటర్ హైదరాబాద్ లో మాత్రం ప్రజలు అంతగా ఆదరించలేదు. కాంగ్రెస్‌కు జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా దక్కించుకోలేకపోయింది. తాజాగా గ్రేటర్ లో బలం పెంచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.. త్వరలో జరిగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పట్టు సాధించాలని భావిస్తోంది.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎదుర్కొంటేనే...**

గ్రేటర్ హైదరాబాద్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువగా ఉన్నారు.. దీంతో ఇక్కడ బలం పుంజుకోవాలంటే.. అది ఇప్పుడు సాధ్యపడదు..దీంతో గ్రేటర్ హైదరాబాద్ ను విభజించాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.. ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇదే విషయాన్ని బయటపెట్టారు.. అభివృద్ధి కోసం జీహెచ్ఎంసీని నాలుగు భాగాలుగా విభజిస్తామని ఆయన ప్రకటించారు.. ఈ స్టేట్మెంట్ రాజకీయవర్గాల్లో లోతైన చర్చలకు దారి తీస్తోంది.. రాజకీయంగా జీహెచ్ఎంసీపై పట్టు సాధించేందుకు ప్రభుత్వం ఈ ప్రతిపాదన తెచ్చిందా అనే టాక్ వినిపిస్తోంది..

**విభజన పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి**

జీహెచ్ఎంసీని నాలుగు భాగాలుగా విభజించాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోందట.. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో 150 డివిజన్లలో 1.50 కోట్ల జనాభా ఉంది. శివారులోని ఏడు మున్సిపల్ కార్పోరేషన్లు, 30 మున్సిపాలిటీల్లో 60 లక్షల జనాభా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.. వీటిని జీహెచ్ఎంసీలో విలీనం చేస్తే జనాభా రెండు కోట్లు దాటుతుంది. ఓఆర్ఆర్ వెలుపల ఉన్న మరో 10 పంచాయితీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని మున్సిపల్ శాఖ ప్రతిపాదనలు చేసింది. వీటన్నింటిని కలిపి గ్రేటర్ సిటీ కార్పోరేషన్‌గా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన తెరమీదికి వచ్చింది.

**నాలుగు భాగాలుగా బల్దియా..**

నాగులు కార్పోరేషన్ లుగా గ్రేటర్, బీఆరఎస్ హయాంలోనే ప్లాన్, కాంగ్రెస్ పాలనలో అమలు. జీహెచ్ఎంసీని తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణం పేరుతో నాలుగు కార్పోరేషన్లుగా చేయాలా లేదా రెండు కార్పోరేషన్లు చేయాలనే చర్చ కూడా ప్రభుత్వంలో జరుగుతోంది.. అయితే నాలుగు కార్పోరేషన్లుగా విభజించాలనే ప్రతిపాదనపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారని అధికారవర్గాల్లో ప్రచారం జరుగుతోంది.. ఇది జరిగితే.. కాంగ్రెస్ రాజకీయంగా బలపడే అవకాశముందని పొలిటికల్ అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు.. అధికారంలో ఉన్న సమయంలోనే గ్రేటర్ లో బలం పెంచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనట.. అందుకోసమే ఈ ప్రతిపాదనలు తెరమీదకొచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.. దీనిపై ప్రతిపక్షాలు ఎలా స్పందిస్తాయో చూడాలి..

## దసరా వస్తుంది.. గ్రామాలలో వెలుగులు తెస్తుంది



**శాలిగౌరారం ,విశాలభారతి:** గత ఆరు నెలలుగా అందాకారంలో మగ్గిపోతున్న గ్రామాలకు దసరా కొత్త వెలుగులు తెచ్చింది.వీధి దీపాలు చెడిపోయి ఇంతకాలం చీకట్లో ఉన్న గ్రామాల్లో దసరా సందర్భంగా గత కొద్ది రోజులుగా కొత్త దీపాలు అమర్చుతున్నారు. దీంతో శాలిగౌరారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలల్లో సుమారు గా 4500 కొత్త వీధి దీపాలు అమర్చ తుండటంతో రాత్రి వేళ వీధులు వెలుగులు విరజిమ్ము తున్నాయి . గతేడాది దసరా సందర్భంగా వేసిన దీపాలు ఆరు నెలల్లో పై మాడిపోయాయి.వీటికి తక్షణమే మరమ్మతులు చేయించడం లేదా,కొత్త బల్బులు వేయించాల్సిన పంచాయతీలు ఆ విషయం మర్చిపోయాయి.మండల కేంద్రమైన శాలిగౌరారం లోను ఆరు నెలలుగా అందాకారమే ఉందంటే అర్థం చేసుకోవాలి.పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాలనలో వీటిపై శ్రద్ధ చూపలేదు. పంచాయతీలకు నెల నెలా రావాల్సిన నిధులు రాకపోవడంతో తామేమి చేయలేకపోయామని పంచాయతీ కార్యదర్శులు చెప్పారు. దసరా సందర్భంగా తప్పనిసరిగా వీధి దీపాలు వేయాలన్న సంప్రదాయం చాలా కాలం గా ఆనవాయితీగా వస్తుంది. దీంతో గ్రామపంచాయతీలల్లో సమస్య కనుమరుగైంది. మంగళవారం గురుజాల,మనిమద్దె గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ సిబ్బంది వెంట ఉంది విధి లైట్లు వేయించారు.

## ప్రపంచ శాంతిని కాపాడాలి

- తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన సిపిఐ




**పాలకీడు, విశాలభారతి:** ప్రపంచ శాంతిని కాపాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుకోరారు. మంగళవారం నాడు నేరేడుచర్ల తహసిల్దార్ సురిగి సైదులు కు వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదం, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధ వాతావారణాన్ని సృష్టించి తన ఆయుధాలను యధేచ్చగా అమ్ముకోవటం కోసం అమాయకపు ప్రజల ప్రాణాలను బలితీసుకోవటం క్షమించరాని నేరం అని తెలిపారు. అలాగే పాలస్తీనా, ఇజ్రాయిల్ ల మధ్య జరుగుతున్న చెదురు, మొదురు సంఘటలను ఉపయోగించుకొని ఆ రెండు దేశాల మధ్య శాంతి నెలకొనెటట్లు ప్రయత్నాలు చేయాల్సిన అమెరికా ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే గల్ఫ్ దేశాలను యుద్ధం ద్వారా అణచివేసి ఆయిల్‌పై పెత్తనం చెలాయించటం కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఖండించాలని, శాంతిని కాపాడాలని, అమెరికా యుద్ధోన్మాదాన్ని పూర్తి స్థాయిలో మోడీ ప్రభుత్వం మద్దతు తెల్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని, దీని కోసం ప్రపంచ దేశాలన్నీ ప్రయత్నించాలని కోరారు. యుద్ధాల వల్ల ప్రపంచశాంతి కరువవుతందని, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, డీజల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, తద్వారా నిత్యజీవితావసర వస్తువులు ధరలు పెరిగిపోతాయని వాటిని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, సామాన్య ప్రజానీకం జీవితాలను కాపాడాలని తెలిపారు. మన దేశ ప్రధానమంత్రి పాలస్తీనా కు మద్దతు గా నిలబడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ ఉల్లెందుల నరేష్ మచ్చ కార్తీక్, సురేష్, నరేందర్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా పలు ఆఫీస్ లను తనిఖీ చేశారు. మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. డాక్టర్ నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. అనంతరం పలు రాకాల రికార్ధులను పరిశీలించారు. అలాగే స్థానిక మండల రెవిన్యూ ఆఫీస్, మండల పంచాయతీ కార్యాలయంలను తనిఖీ చేసి, పలు రికార్ధులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రతి నేల వేతనాలు వస్తున్నాయా అని వారిని అడిగి వారి సమస్యలు తీసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న అధికారులకు వారి సమస్యలు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి రోజూ క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, మురుగు నీటి కాల్వలు, రోడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు.

## డీఎస్సీ ఎస్జీటీలో ఉద్యోగం సాధించిన గుమ్మడి పవన్



**పినపాక, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నిర్వహించిన డి ఎస్ సి , ఎస్ జీ టి పరీక్షల ఫలితాలు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రకటించింది. పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం కి చెందిన గుమ్మడి పవన్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్, సెకండరీ గ్రేడ్ టీచర్ డి ఎస్సి,ఎస్జీటిలో ఉద్యోగం సాధించాడు. జిల్లాల విద్యాశాఖ కార్యాలయాల నుండి కాల్ వచ్చింది అని తెలిపాడు. గుమ్మడి పవన్ ని పలువురు ప్రభుత్వ అధికారులు, లెక్చలర్లు, మండలంలోని ప్రజా నాయకులు, సన్నిహితులు ప్రశంసిస్తున్నారు.

## అధ్వానంగా పినుపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల



**పినపాక, విశాలభారతి:** మండల కేంద్ర సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులే ఎక్కువగా చదువుతుంటారు. కరకగూడెం, పినపాక రెండు మండలాల విద్యార్థి విద్యార్థినులు పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. కళాశాలలో మౌలిక వసతులు కరువయ్యాయి. త్రాగు నీటి సమస్య వేధిస్తుంది , ఆర్ వో నీటి శుద్ధ ప్లాంట్ కళాశాలలో ఉన్నా గతకొద్ది రోజులుగా నిరుపయోగం గా ఉంది. స్వచ్ఛమైన నీరు అందడం లేదు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల కోసం బయట నుండి నీటిని డబ్బాలలో కొనుగోలు చేస్తుంది. మూత్రశాలకు బాలికలు , బాలురకు వేరు గా ఉన్న వాటికి నీటి సౌకర్యం లేదు. నల్లాలు ధ్వంసమయ్యాయి, మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావస్థలో వుండటం తో విద్యార్థులతో పాటు లెక్చరర్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. తరగతి గదులలో గచ్చు పగిలి గుంతలు గుంతలుగా ఏర్పడింది, విద్యార్థులు ఆదమరిచి కాలు స్లిప్ అయ్యి కింద పడితే అంతే సంగతులు, తరగతి గదులలో నడవటానికి చాలా ఇబ్బందిగా ఉంది. సమస్యలపై అధికారులు స్పందించాలని కోరుతున్న లెక్చరర్లు , సమస్యలు తిష్టవేయడం వల్లే ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఆదరణ తగ్గుతుంది అని అధ్యాపకులు చెబుతున్నారు. సమస్యల పై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా, పట్టించుకోవడం లేదు అని కళాశాల లెక్షరర్లు వాపోతున్నారు. జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరుతున్నారు. అధికారులు స్పందించి కళాశాల సమస్యలు పరిష్కరించే చొరవ చూపించాలని విద్యార్థులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యలపై ఆరా తీసిన ఎమ్మెల్యే

- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు వ ఏజెన్సీ మండలాలలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీసిన ఆయన దసరా పండుగ అనంతరం పంచాయతీల వారీగా పర్యటిస్తూ గ్రామపంచాయతీలో మేలుకున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. వాజేడు గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్య ఉన్న కొంగాల వాగు బ్రిడ్జి వద్ద రహదారి ధ్వంసం కావడంతో రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లతో కంకర మట్టిని తోలి రహదారి నిర్మాణం చేపట్టారు దానిని పరిశీలించిన ఎమ్మెల్యే వెంకట్రావు ఆర్ అండ్ బి డి ఈ తో ఫోన్లో మాట్లాడి రహదారి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వాజేడు మండలంలో విద్యుత్ సమస్య ఎక్కువగా ఉందని ఇప్పటివరకు ఐదు ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోవడంతో మిర్చి రైతులు ఇబ్బంది పడుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకుపోవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు సబ్ స్టేషన్ వద్దకు వెళ్లి విద్యుత్ సమస్య వివరాలు ఎలక్ట్రికల్ ఏఈ ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వాజేడు తాసిల్దార్ ప్రసాద్ ఎంపీడీవో విజయ వెంకటాపురం సిఐ బండార్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షబ్బీర్ పాషా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజుఎస్ కే ఖాజావలి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు రాణి మేకల రాంబాబు, చెన్నం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అవిల్లమ్మ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**అడ్డగూడూరు, విశాలభారతి:** మండల పరిధిలో మనయికుంట గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా మూసి కాలువలో పడి మరణించిన బోడ అవిల్లమ్మ కుటుంబానికి వరద బాధిత సహాయం కింద ఎమ్మెల్యే సామేల్ మంగళ వారం 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు కష్టపడి పనిచేసి నన్ను గెలిపించిన కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. తదనంతరం బొడ్డుగూడెం గ్రామానికి చెందిన రూ.18 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**శాలిగౌరారం అక్టోబర్ 8,విశాలభారతి:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని శాలిగౌరారం మండల ప్రత్యేక అధికారి చరితా రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండల పరిషత్తు కార్యాలయం లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చరితా రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల కలిపించాలన్నారు. ధాన్యం లో తాలు, మట్టి లేకుండా రైతులు తీసుకరావాలని కోరారు.అన్ని గ్రామాల్లో హరిత హారం లో భాగంగా మొక్కలను విరివిగా నటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి,ఏపీఎం జానకి, ఏపివో గంగమ్మ,ఐకెపి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాసాని నాగేశ్వరావు ఎన్నిక



**నడిగూడెం, విశాలభారతి:** పిఆర్టియుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండలంలోని కరివిరాల ఆదర్శ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కాసాని నాగేశ్వరరావుని మంగళవారం హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.టిఆర్టియు టీఎస్ ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కాసాని నాగేశ్వరరావును రాష్ట్ర,జిల్లా నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



## హరినాయక్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మరిపెడ, విశాలభారతి:** మండలం లోక్య తండాలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన, బానోత్ హరి కుటుంబాన్ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డి ఎస్ రెడ్యా నాయక్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పానుగోతు వెంకన్న, తదితరులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో దుర్గామాత



**నూతనకల్, విశాలభారతి:** దేవి శరన్ననవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలో ప్రతిష్టించిన దుర్గామాతకు మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రంలోని శ్రీమాతా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు పురోహితులు శ్రీరాం శర్మ ఆధ్వర్యంలో బత్తిని లింగయ్య మల్లికాంబ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మారగాని రమేష్ గౌడ్, బత్తిని మనోజ్, బొడ్డుపల్లి ఉదయ్, కాముని కిరణ్, లింగన్న, మహేందర్, పండు, శ్యామ్, మహేష్, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేకంగా నడుస్తున్న బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

- సింగరేణి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి
- అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కి వినతి పత్రం అందజేత



**మణుగూరు, విశాలభారతి:** మణుగూరు ప్రాంతంలో అక్రమంగా చట్ట వ్యతిరేకంగా నడుస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే ఎత్తివేయాలని, ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని మంగళ వారం సామాజిక కార్యకర్త కర్నె బాబురావు అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పర్మినెంట్ వార్డ్ బాయ్ ల రాకతో వార్డ్ బాయ్ ఉపాధి కోల్పోయి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గా పరుగు పందెంలో పాల్గొనీ గత తొమ్మిది నెలలుగా ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. సింగరేణి వార్డ్ బాయ్ లు దళితులు ఆర్ విద్యాసాగర్, కడారి రాము, మరియు మనోజ్ లకు కొత్త బొగ్గు గనుల కోసం భూములు దానం చేసిన సింగరేణి భూ నిర్వాసితులు వెంకట్రావు,అమరసెట్టి సాయి, ఇర్షాద్ పాషా లకు న్యాయం చేయాలని కోరారు. ప్రవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకాల్లో అభ్యర్థుల విజ్ఞప్తులతోపాటు కార్మిక సంఘాల మనవి ని కూడా ఖాతరు చేయకపోగా నిజం చెప్పరు అబద్ధం ఆడరు అన్న చందాన సెక్యూరిటీ ఏజెన్సీ వారు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని అభ్యర్థించినట్లు ఆయన తెలిపారు. విషయాన్ని చాలా ఓపికగా విని మణుగూరు ఏరియా జిఎంతో మాట్లాడి సెక్యూరిటీ ఏజెన్సీ వారు నిర్వహించిన పరుగు పందెంలో పాల్గొనటమే యూనిఫామ్ కూడా ఇచ్చి మాట తప్పిన సెక్యూరిటీ ఏజెన్సీ పై విచారణ జరిపిస్తానని , రామల్ల విద్యాసాగర్ మరియు ఇతరులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతారని హామీ ఇచ్చినట్లు బాబురావు తెలిపారు.



## డీఎస్సీ ఫలితాలో వర్గీకరణ అమలు చేయాలి

**నడిగూడెం, విశాలభారతి:** ఈ నెల 9 లోపే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేసి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఎమ్మెస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నెల 9న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగు నల్ల జెండాలు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే మాదిగలను మోసం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేయడం తగదన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు నేపథ్యంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సిల వర్గీకరణ అనంతరమే తెలంగాణలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో 11,062 ఉపాధ్యాయ నియామకాల్లో వర్గీకరణ అనుగుణంగా న్యాయమైన వాటా 1200ల ఉద్యోగాలు మాదిగలు ఉపకులాలకి రావాల్సి ఉండగా కేవలం 200 మందికే ఉద్యోగాలు రావడం జరిగిందన్నారు. వర్గీకరణ అమలు చేయకుండా ఈ నెల 9న నియామక పత్రాలు ఇవ్వడం వలన మాదిగలకు,మాదిగ ఉపకులాలకి తీరని అన్యాయం చేసినట్టేనని అన్నారు. తక్షణమే నియామకాలు ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ వంశీ విజయ్, నిఖిత్, రాహుల్, అవినాష్, శ్రీపతి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నడిగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ విద్యాసాగర్, ఫణీశ్వర్, భరత్ రెడ్డి యం విజయ,జి విజయ,బుజ్జి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రైతు భరోసా హామీలను అమలు చేయాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

**కురవి, విశాలభారతి:** ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణమాఫీ రైతు భరోసా లాంటి హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ కురవి గ్రామ శాఖ కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొని నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్నా రైతుల పెట్టుబడికి కావలసిన రైతు భరోసా ఇప్పటివరకు జమ చేయకపోవడం శోచనీయమని రెండు లక్షల వరకు రైతుల రుణమాఫీని బేషరతుగా అమలు చేస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్ ప్రభుత్వం అనేక కుంటిసాకులతో ఇప్పటివరకు కేవలం 50 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ పై మంత్రులు రోజుకో మాట చెప్పడం కాకుండా బేషరతుగా రెండు లక్షల వరకు రుణమాఫీని బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు చేశారు. భారీ వర్షాల మూలంగా తెగిన చెరువుల, కుంటల కట్టలను వెంటనే మరమ్మతులు చేయించి ఎస్సారెస్పీ జలాలచే ఆ చెరువులను కుంటలను నింపి రబీ సీజన్లో రైతుల సాగు ఉపయోగపడే విధంగా చేయాలని కోరారు. ఈ సమావేశంలో కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, గ్రామ కార్యదర్శి తురక రమేష్, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
బుధవారం, 09.10.2024 హైదరాబాద్


# పుష్ప 2 ది రూల్ ఫస్టాఫ్ లాక్



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్ చిత్రం పుష్ప 2 దిరూల్. పుష్ప దిరైజ్ సాధించిన బ్లాకబస్టర్ విజయమే అందుకు కారణం. ఆ చిత్రం లోని ప్రతి అంశం సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకుంది. ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పుష్ప2 గురించి ప్రతి అంశం సన్సేషనే.. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రం ఫస్ట్‌హాఫ్ లాక్ చేశారు.. ఈ ఫస్ట్‌హాఫ్ అద్భుతంగా వుందని, ప్రేక్షకులు ఎంత ఊహించుకున్నా అంతకు తగ్గేదేలే లా వుందని అంటున్నారు చిత్ర యూనిట్ సభ్యులు. ప్రస్తుతం ఈ చిత్రం బ్యాలెన్స్ షూటింగ్‌ను జరుపుకుంటునే మరోవైపు నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్, రెండు పాటలు ఎంతటి సంచలనం సృష్టించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో డిసెంబరు 6న పుష్ప2 క్రియేట్ చేయబోయే రిక్డార్డుల గురించి అందరి రెడీ కావాల్సిందే. అంతేకాదు ఈ చిత్రం రిలీజ్‌క ముందే 1000 కోట్ల ప్రీరిలీజ్ బిజినెస్ పూర్తిచేసిందని అంటున్నాయి ట్రేడ్ వర్గాలు.



# 'జిగ్రా' ట్రైలర్ చూస్తేనే ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందని చెప్పొచ్చు: త్రివిక్రమ్

ఆలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన 'జిగ్రా' చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. 'జిగ్రా' చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రానా విడుదల చేస్తున్నారు. పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌లు విడుదల చేసిన జిగ్రా తెలుగు ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. మంగళవారం నాడు ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, రానా దగ్గుబాటి, సమంతలు ముఖ్య అథితులుగా విచ్చేశారు. త్రివిక్రమ్, సమంత చేతుల మీదుగా బిగ్ టికెట్ లాంచ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో.. త్రివిక్రమ్ మాట్లాడుతూ.. 'నాకు ఇష్టమైన ఇద్దరు హీరోయిన్లు ఆలియా, సమంత గారు ఇక్కడే ఉన్నారు. రజినీకాంత్ గారికి అన్ని భాషల్లో ఫ్యాన్స్ ఉన్నారు. ఆ తరువాత సమంత గారికే ఉన్నారనిపిస్తుంది. జిగ్రా ట్రైలర్ చూస్తే.. థియేటర్‌కు వచ్చి సినిమా చూడు అని పిలిచినట్టుగా అనిపించింది. జిగ్రా కోసం ఆలియా ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ మూవీ కోసం ఫిజికల్‌గానూ కష్టపడ్డారు. కొన్ని సార్లు ట్రైలర్ చూస్తేనే సినిమా సూపర్ హిట్ అని చెప్పొచ్చు. వాసన్ బాలా గారి సినిమా అంటే నా పెద్ద కొడుక్కి చాలా ఇష్టం. ఫలితం గురించి ఆలోచించకుండా సినిమాను తీసే ధైర్యం వాసన్ గారికి ఉంది. రాహుల్‌తో గుంటూరు కారం సినిమాను చేశాను. ప్రయత్నపూర్వకంగా ఏదైనా చేస్తే సక్సెస్ కాదనిపిస్తుంది. ఏదైనా సరే సహజంగా జరిగిపోవాలనేది నమ్ముతాను. నది ప్రవాహంలా ఉండాలనిపిస్తుంది. అందులో కొన్ని సార్లు గెలవొచ్చు.. ఓడిపోవచ్చు. సమంత సెట్‌లో ఓ డైనమేట్‌లా ఉంటుంది. ఈ ఈవెంట్‌లో ఆలియాని చూస్తే కూడా డైనమేట్‌లా అనిపించారు. అక్టోబర్ 11న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

# స్వాగ్‌లో డ్యూయల్ రోల్ లో రీతు వర్మ పర్ ఫార్మెన్స్



అందం, ప్రతిభ గల అతి తక్కువ మంది తెలుగు హీరోయిన్స్ లో ఒకరు రీతు వర్మ. ఆమె తన రీసెంట్ రిలీజ్ "స్వాగ్" తో మరోసారి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో ద్విపాత్రాభినయం చేసి తన నటనతో మెప్పిస్తోంది రీతు వర్మ. పురుషాధిక్యాన్ని వ్యతిరేకించే వింజామర వంశ మహారాణి రుక్మిణీ దేవి, అన్యాయాన్ని ఎదిరించే సివిల్ ఇంజినీర్ అనుభూతి పాత్రల్లో రీతు వర్మ సూపర్బ్ పర్ ఫార్మెన్స్ చేసింది. స్వాగ్ సినిమా గురించి మాట్లాడేవారు రీతు వర్మ పర్ ఫార్మెన్స్ గురించి తప్పక చెబుతున్నారు. రీతు వర్మ నటన హైలైట్ గా నిలుస్తోందనే ప్రశంసలు వస్తున్నాయి. స్వాగ్ సినిమాలోని క్యారెక్టర్స్ ను ఛాలెంజింగ్ తీసుకుని నటించింది రీతు వర్మ. ప్రస్తుతం రీతు వర్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. హాట్ స్టార్ కోసం ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రీతు వర్మకు ఈ సిరీస్ డిజిటల్ ఎంట్రీ కానుంది.

# భారీ క్లైమాక్స్ షూటింగ్ లో "కోడి బుర్ర"



హీరో శ్రీరామ్ నటిస్తున్న కొత్త సినిమా "కోడి బుర్ర". అల్లుకున్న కథ అనేది ఈ సినిమా ఉపశీర్షిక. ఈ చిత్రాన్ని వీ 4 క్రియేషన్స్ బ్యానర్ లో కంచర్ల సత్యనారాయణరెడ్డి, గట్టు విజయ్ గౌడ్, చిన్ని చందు, వట్టం రాఘవేంద్ర, సముద్రాల మహేశ్ గౌడ్ నిర్మిస్తున్నారు. చంద్రశేఖర్ కానూరి దర్శకత్వం వహిస్తున్నారు. శృతి మీనన్, ఆరుషి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కోడి బుర్ర సినిమా ప్రస్తుతం సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ షెడ్యూల్ భారీ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్సులు చిత్రీకరిస్తున్నారు. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని మూవీ టీమ్ చెబుతున్నారు. త్వరలోనే "కోడి బుర్ర" చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తామని దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు చంద్రశేఖర్ కానూరి మాట్లాడుతూ ముందుగా ప్రేక్షకులందరికి దసరా శుభాకాంక్షలు. మా "కోడి బుర్ర" అల్లుకున్న కథ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రస్తుతం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ చేస్తున్నాం. భారీ క్లైమాక్స్ సన్నివేశాలు రూపొందిస్తున్నాం. ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ మూవీకి ఆకర్షణగా నిలవనుంది. హీరో శ్రీరామ్ గారు, మా ప్రొడ్యూసర్స్, ఇతర టీమ్ ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. సినిమాను మంచి క్వాలిటీతో కంప్లీట్ చేసి త్వరలోనే మీ ముందుకు థియేట్రికల్ రిలీజ్ ద్వారా తీసుకొస్తాం. అన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగు ఆడియెన్స్ కు దసరా శుభాకాంక్షలు. "కోడి బుర్ర" సినిమాలో హీరోగా నటిస్తుండటం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మా మూవీ క్లైమాక్స్ షూట్ చేస్తున్నాం. ఇందులో భారీ యాక్షన్ సీక్వెన్సులు తెరకెక్కిస్తున్నారు. చాలా ఫాస్ట్ గా మూవీ షూటింగ్ చేస్తున్నాం. మా మూవీ యాక్షన్ థ్రిల్లర్ గా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. కథలో ఎన్నో మలుపులు ఉంటాయి. వాటిని ఇప్పుడే రివీల్ చేస్తే మీకు థ్రిల్ పోతుంది. అందుకే థియేటర్ లోనే "కోడి బుర్ర" సినిమాను చూడండి. ఈ రోజు కాన్సెప్ట్ ఓరియెంటెడ్ గా వచ్చే మూవీస్ సక్సెస్ అవుతున్నాయి. "కోడి బుర్ర" సినిమా కథ మీ చుట్టూ జరుగుతున్నట్లే ఉంటుంది. చాలా రియలిస్టిక్ మూవీ ఇది. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుంది. నాకు ఈ మూవీ చేసే ఛాన్స్ ఇచ్చిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు. నిర్మాత వట్టం రాఘవేంద్ర మాట్లాడుతూ"వి 4 క్రియేషన్ బ్యానర్ లో మేము నలుగురం కలిసి ప్రొడ్యూస్ చేస్తున్న మూవీ ఇది. కోడిబుర్ర అనేది మంచి క్యాచి టైటిల్. ఈ చిత్రంలో శ్రీరాం గారు కీరోల్ పోషిస్తుండటం ఆనందంగా ఉంది.అలాగే ఆనంద్ గారు, రాంప్రసాద్, జెమినీ సురేష్ వంటి వారు నటిస్తుండటంసంతోషంగా ఉంది. ప్రస్తుతం మంచి యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేస్తున్నాం. ఈ సినిమాను చాలా రిచ్ గా తెర కెక్కిస్తున్నాం. డెఫినెట్ గా ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం. అన్నారు

# 'అఘతియా' ఫస్ట్ లుక్ రిలీజ్



అనేక బ్లాక్ బస్టర్ హిట్ లను నిర్మించిన వేల్స్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ డా. ఇషారి కె. గణేష్ ఇప్పుడు అనీష్ దేవ్ నేతృత్వంలోని WAM ఇండియాస్ తో కలిసి జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ ప్రధాన పాత్రలో పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'అఘతియా' మూవీని నిర్మిస్తున్నారు. రాశి ఖన్నాతో పాటు యూరోపియన్ నటి మటిల్డా & అమెరికన్ నటుడు ఎడ్వర్డ్ సోన్నెన్‌బ్లిక్ కీలక పాత్రలను పోషించారు. ప్రొడక్షన్ హౌస్‌లు తమ అప్ కమింగ్ "అఘతియా" ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. లీడ్ యాక్టర్స్, వారి ఇంటెన్స్ ఫేస్ లతో ఉన్న ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ పోస్టర్ 'అఘతియా' మునుపెన్నడూ లేని సినిమా అనుభూతిని అందిస్తుందని సూచిస్తుంది. ప్రముఖ హాస్యనటులు యోగి బాబు, VTV గణేష్, మొట్టా రాజేంద్రన్ & రెడిన్ కింగ్స్లీ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం ప్రముఖ లిరిక్ రైటర్ పా. విజయ్. దీపక్ కుమార్ పతి సినిమాటోగ్రఫీని, శాన్ లోకేష్ ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మించిన "అఘతియా" ఎంటర్ టైన్మెంట్ ఎలిమెంట్స్ తో కూడిన ఫాంటసీ థ్రిల్లర్. ఈ పాన్‌ఇండియా చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. సినిమా కోర్ థీమ్ జీవా, యాక్షన్ కింగ్ అర్జున్ మధ్య బాండింగ్ చుట్టూ వుంటుంది. ఇందులో రాశి ఖన్నా, మటిల్డా నటించిన ఫాంటసీ సన్నివేశాలు రివర్టింగ్ స్క్రీన్‌ప్లేలో ఉండబోతున్నాయి. ఈ సినిమాలో దాదాపు 90 నిమిషాల పాటు అద్భుతమైన CG విజువల్స్ అలరించబోతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌కి యువన్ శంకర్ రాజా సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రం గురించి దర్శకుడు పా.విజయ్ మాట్లాడుతూ.. ''అఘతియా హ్యూమన్ ఎమోషన్స్ తో ఫాంటసీని బ్లెండ్ చేసిన డ్రీమ్ ప్రాజెక్ట్. ఇది మ్యాజిక్ గురించి మాత్రమే కాదు, పాత్రల మధ్య బాండింగ్ గురించి, తెలియని ప్రపంచం గుండా వారి జర్నీని ఆవిష్కరించే అద్భుత చిత్రీకరణ. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది' అన్నారు.

# ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ లో ఓదెల 2



తమన్నా భాటియా, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ కొలాబరేషన్ లో హైలీ యాంటిసిపేటెడ్ సీక్వెల్ 'ఓదెల 2' లో మునుపెన్నడూ చూడని పాత్రలో మెస్మరైజ్ చేయడానికి రెడీగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ గా వస్తున్న ఈ మూవీని అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్‌లుక్, పోస్టర్, బీహైండ్ ది స్క్రీన్ కంటెంట్ తో సంచలనం సృష్టించింది. తన కెరీర్‌లో తొలిసారిగా తమన్నా ఈ సినిమాలో శివశక్తి (నాగ సాధు) పాత్రలో నటిస్తోంది. ఓదెల 2 చివరి షెడ్యూల్ ఓదెల విలేజ్ లో జరుగుతోంది. మహాదేవుని ఆశీస్సులతో కాశీలో ప్రారంభమైన ఈ థ్రిల్లింగ్ సీక్వెల్ ఇప్పుడు ఓదెల మల్లన్న క్షేత్రంలో చిత్రీకరణ జరుగుతోంది. టీం ఐకానిక్ ఓదెల మల్లన్న ఆలయం, గ్రామంలోని అందమైన ప్రదేశాలలో కీలక సన్నివేశాలను షూట్ చేస్తోంది. తమన్నా, మురళీ శర్మ, హెబ్బా పటేల్, యువ, ఇతర నటీనటులు చిత్రీకరణలో పాల్గొంటున్నారు. తమన్నా మొదటి సారి ఓదెల విలేజ్ లో షూటింగ్ చేస్తున్నారు. ఈ చివరి షెడ్యూల్‌ను రూపొందించడానికి సహకరించిన ఓదెల గ్రామస్తులకు మేకర్స్ కృతజ్ఞతలు తెలిపారు. సంపత్ నంది సూపర్ విజన్ లో ఓదెల 2 ఎమోషనల్ డెప్త్, అడ్రినలిన్‌పంపింగ్ యాక్షన్‌తో నిండిన గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది.

# 25న 'పొట్టేల్'



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. రీసెంట్ గా రిలీజైన అజయ్ ఫస్ట్ లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'పొట్టేల్' అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. మంగళవారం (అక్టోబర్ 29) దీపావళి సెలవు సినిమాకి అడ్వాంటేజ్ కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, వారి కుమార్తె ఇంటెన్స్ ఫేస్ లతో ప్రజెంట్ చేసింది. మరో పార్ట్ లో హీరోని గ్రామస్తులు వెంబడిస్తున్నట్లు కనిపించడం ఆసక్తికరంగా వుంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.